## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :112 మంగళవారం, నవంబర్ 19, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## మహారాష్ట్రలో ముగిసిన ప్రచారం.. రేపే పోలింగ్

మహారాష్ట్రలో 2 కూటములకూ సవాలే



### తుది మెరిట్ జాబితా

## ఇప్పుడే ఖరారు చేయం

పీజీ మెడికల్ కౌన్సెలింగ్‌పై హైకోర్టుకు హెల్త్ వర్సిటీ హామీ



## బీఆర్ఎస్ హయాంలో సర్వేతో దోపిడీ

నాటి వివరాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు

ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే తాజా సర్వే: పొంగులేటి



# పిల్లలు ఎందరున్నా పోటీకి ఓకే

- స్థానిక ఎన్నికలపై పీఆర్ చట్టానికి సవరణ
- దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గింది
- మన రాష్ట్రంలో 1.6కి పడిపోయింది
- 15 ఏళ్ల లోపు పిల్లల సంఖ్య తగ్గుతోంది
- సంతానోత్పత్తిని, యువ జనాభాను
- పెంచేందుకే ఈ బిల్లు: మంత్రి మనోహర్
- బిల్లుకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం
- పురపాలక చట్టానికీ ఇదే సవరణ

అమరావతి, నవంబరు 18 : రాష్ట్రంలో ఎంత మంది సంతానం కలిగి ఉన్నవారైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు మార్గం సుగమమైంది. ఆ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖల చట్టాలకు చేసిన సవరణలను శాసనసభ సోమవారం ఆమోదించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరఫున పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.. అసెంబ్లీలో పంచాయతీరాజ్ చట్టం–1994లో సవరణలు ప్రతిపాదిస్తూ బిల్లును ప్రవేశపెట్టారు. ఎందుకు సవరణ చేయాల్సి వస్తోందో వివరించారు. 1980–90 మధ్య దేశంలో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని.. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్న వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ టీడీపీ ప్రభుత్వం 1994 మే 30న ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిందని చెప్పారు. 'ఆ తర్వాత ఈ చట్టాన్ని వివిధ రాష్ట్రాల్లో అమలు చేశారు. జాతీయ ఆహార భద్రతను కూడా

(మిగతా 2వ పేజీలో)

# మోదీజీ.. సవాల్ చేస్తున్నా కమిటీని పంపండి!: సీఎం రేవంత్

- పుణేలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మా గ్యారంటీలు కచ్చితం.. మీలా విఫల హామీలు కాదు
- కేంద్ర మంత్రి, అధికారి ఆధ్వర్యంలో కమిటీని పంపండి
- మా హామీల అమలు వివరాలన్నీ అందజేస్తా..
- ఏదైనా తప్పు ఉంటే క్షమాపణలు చెప్తా..



ముంబై: పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని సీఎం రేవంత్ విమర్శించారు. వారికి చెప్పుకోవడానికి ఏమీ లేకనే తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన రేవంత్ సోమవారం పుణెలో మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రధాని అయ్యాక కార్పొరేట్ కంపెనీలకు రూ.16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారని.. అదే తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నించడం ఏమిటని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ హామీల అమలు విషయంలో ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. "ఇచ్చిన హామీలన్నింటిలో విఫలమైన ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాల హామీలపై ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసింది. ఈ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో నేను మోదీకి సవాల్ విసురుతున్నాను. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపండి. మేం ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తున్న వివరాలన్నీ వారికి ఇస్తాం. అవసరమైతే వారు హైదరాబాద్‌కు వచ్చేందుకు

(మిగతా 2వ పేజీలో)



### తిరుపతి ప్రజలకు

## శ్రీవారి దర్శనంపై పవన్ కల్యాణ్ స్పందన

- నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనం
- చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన కీలక నిర్ణయం.. అభినందించిన పవన్ కల్యాణ్

# మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

- హక్కుల కోసం 9 నెలలుగా గిరిజనుల పోరాటం
- దమనకాండపై
- రాహుల్, మోదీ స్పందించాలి
- రూ.60 లక్షల భూమికి
- రూ.8 లక్షలైనా ఇవ్వరా?
- రేవంత్ రెడ్డి సోదరుడికి ఏ హోదాతో ప్రోటోకాల్?
- ప్రభుత్వాన్ని అస్థిరపర్చం.. రేవంతే ఐదేళ్లూ ఉండాలి
- ఆ తర్వాత 15 ఏళ్లు మేమే.. ఢిల్లీలో కేటీఆర్



న్యూఢిల్లీ, నవంబరు 18 : తెలంగాణలోని లగచర్లలోనూ మణిపూర్ వంటి పరిస్థితే ఉందని, అక్కడి గిరిజనుల గోడు దేశమంతా వినాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. తెలంగాణలో గిరిజనులకు న్యాయం దక్కడం లేదని, అందుకే వారి సమస్యను దేశ రాజధాని ఢిల్లీకి తీసుకొచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాల్సిన అవసరం తమకు లేదని, ఐదేళ్లూ ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఢిల్లీకి కావాల్సిన మూటలు అందించగల సత్తా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. అందుకే ఆయనే ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా ఉంటాడని భావిస్తున్నానని, ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆ తర్వాత 15ఏళ్లు అధికారం తమదేనన్నారు. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో లగచర్ల బాధితులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత లగచర్ల ఘటన, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల గత వ్యాఖ్యల వీడియోను ప్రదర్శించారు. ఆ తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ మణిపూర్, ముంబైలోని ధారావి, యూపీలోని ఝాన్సీ ఘటనపై తాము విచారం వ్యక్తం చేస్తున్నామని, లగచర్ల ఘటన

(మిగతా 2వ పేజీలో)

## పిల్లలు ఎందరున్నా పోటీకి ఓకే

దృష్టిలో పెట్టుకుని జనాభా పెరుగదలను నియంత్రించడానికి అప్పుడీ చట్టం అవసరమైంది. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలకు దీనిని వర్తింపజేశారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ప్రకారం.. దేశవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతోంది. 1993-94లో 3.7గా ఉన్న ఈ రేటు ఇప్పుడు 2.1కి తగ్గిపోయింది. మన రాష్ట్రంలో ఇది 1.6కి పడిపోయింది. సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడంతో పాటు జనాభాలో 15 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారి సంఖ్య భారీగా పడిపోతోంది. 2015-16లో దేశ జనాభాలో 15 ఏళ్ల వయస్కులు 28.6 శాతం ఉంటే ఇప్పుడు 2 శాతానికి తగ్గిపోయింది. ఇది మన దేశ వృద్ధి రేటుపై ప్రభావం చూపే అవకాశముంది.

## మోదీజీ.. సవాల్ చేస్తున్నా కమిటీని పంపండి!: సీఎం రేవంత్

విమాన ఖర్చులు కూడా మేమే భరిస్తాం. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. మంగళవారం బీజేపీ నాయకులు హైదరాబాద్‌కు వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశంపై వివరాలు అందజేస్తా. అందులో ఏవైనా తప్పులు ఉంటే క్షమాపణలు చెబుతా..” అని చెప్పారు. తమ గ్యారంటీలన్ని ఖచ్చితమైనవని, మోదీలా విఫల హామీలు కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదని.. భారతీయ జూటా (అబద్ధాల) పార్టీ అని అభివర్ణించారు.

## తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనంపై పవన్ కల్యాణ్ స్పందన

**నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం**

**ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనం**

**చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన కీలక నిర్ణయం.. అభినందించిన పవన్ కల్యాణ్**

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన నేడు ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. తిరుపతి ప్రజలకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం అవకాశం కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ నిర్ణయం తిరుపతి ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. టీటీడీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనం విషయాన్ని తిరుపతి ప్రజలు ఎన్నికల సమయంలో తన దృష్టికి తీసుకువచ్చారని, ఇప్పుడు టీటీడీ నూతన పాలకమండలి తొలి సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పవన్ పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను పరిరక్షించే దిశగా ఆలోచనలు చేస్తూ, ఆ మేరకు అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తూ నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు.




## మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

వాటికంటే తక్కువేం కాదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను దేశ ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకే ఢిల్లీకి వచ్చామన్నారు. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదే పదే ప్రస్తావిస్తారని, అయితే రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన మహిళల ఆవేదనను రాహుల్ వినాలన్నారు. అర్ధరాత్రి పోలీసులు వచ్చి ఎలా లైంగిక దాడులు చేస్తున్నారో, ఎలా శారీరకంగా హింసించారో, ఎలా అరెస్టులు చేస్తున్నారో లగచర్ల బాధితులు వివరంగా చెబుతున్నారని, ఆ దమనకాండపై ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. దేశంలో తెలంగాణ అనే రాష్ట్రం ఉందని ప్రధాని మరిచిపోయారా? అని వ్యాఖ్యానించారు. 50 నుంచి 60 ఏళ్లుగా ఇవే భూములపై ఆధారపడి బతుకున్నామని, రేవంత్‌రెడ్డి అల్లుడి ఫార్మా కంపెనీ కోసం తమ భూములను కోల్పోవాలా? అని గిరిజనులు ప్రశ్నిస్తున్నారన్నారు. తెలంగాణలో చిన్నపిల్లలు పిలిచినా వస్తానని చెప్పిన రాహుల్‌కు గిరిజన మహిళ ఆక్రందనలు ఎందుకు వినిపించటం లేదన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూ రాహుల్ మాటలు చెప్పడం కాదని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపాలన్నారు.

**9 నెలలుగా పోరాడుతుంటే...**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచిగిరిజనుల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఫార్మా విలేజ్ కోసం తమ భూములు ఇవ్వబోమని 9 నెలలుగా లగచర్ల రైతులు పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి సహా ఎవరూ వారికి సమయం ఇవ్వలేదన్నారు. కలెక్టర్ వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు వారిని అరెస్టు చేశారన్నారు. దాదాపు 30 మంది రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. సంగారెడ్డి జైలుకెళ్లి చూశామని, వాళ్లు నడవలేకపోతున్నారని తెలిపారు. కొట్టామని జడ్జి ముందు చెబితే మళ్లీ కొట్టి కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. లగచర్లలోనే కాదని, భూములు ఇవ్వబోమని సంగారెడ్డిలో కూడా రైతులు ఆందోళన చేశారన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా వాళ్ల ఫ్యామిలీ ప్యాకేజ్‌గా మార్చేస్తున్నారన్నారు. తాము ఫార్మాసిటీ కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమి సేకరించామని, అయితే తాము రైతులను ఒప్పించి, మెప్పించి వారికి సరైన పరిహారం ఇచ్చామన్నారు. భూమి ఇచ్చే రైతులకు అన్యాయం జరగవద్దని కాంగ్రెస్ పార్టీయే భూసేకరణ చట్టం తీసుకొచ్చిందని, కానీ తెలంగాణలో గిరిజనుల భూముల విలువ రూ.60 లక్షలు ఉంటే, కనీసం రూ.8 లక్షలు కూడా ఇవ్వడం లేదన్నారు.

**రేవంత్ ప్రైవేట్ సైన్యంగా పోలీసులు**

సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ సైన్యంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం సోదరుడు రైతులను బెదిరిస్తూ, పాల్పడుతున్న అరాచకాలపై ఇప్పటికీ ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు. ఆయన వార్డు సభ్యుడు కూడా కాదని, కానీ ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి కలెక్టర్ వచ్చి స్వాగతం పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అకృత్యాలపై, ప్రజల సమస్యలపై బీజేపీ నాయకులు మాట్లాడటం లేదన్నారు. లగచర్ల బాధితులకు ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు. అఘాయిత్యాలకు పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కేంద్రానికి కూడా మనసుంటే ఈ విషయంలో వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ హయాంలో సర్వేతో దోపిడీ

**నాటి వివరాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు**

**ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే తాజా సర్వే: పొంగులేటి**



హైదరాబాద్, నవంబరు 18 : అన్ని వ్యవస్థలను స్తంభింపజేసి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని, దాని ద్వారా ప్రజల ఆస్తులను గుర్తించి వాటిని కొల్లగొట్టారని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. చాలా గొప్ప సర్వే చేశామని చెప్పిన బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగానే వివరాలను బయటపెట్టలేదని అన్నారు. నాటి సర్వే ద్వారా బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు పెంచుకున్నారని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఎక్కడ ఉన్నాయో తమకూ తెలియడం లేదని పేర్కొన్నారు. సర్కారు చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే)పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో పొంగులేటి సచివాలయంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రగతికి ఏం చేయాలి? భవిష్యత్తులో ప్రజలకు ఏం అవసరం? అనేది తెలుసుకునేలా సర్వేను శాస్త్రీయంగా చేపట్టామన్నారు. ప్రజల వ్యక్తిగత, కుటుంబ అవసరాలు ఏమిటి, పంచాయతీలు, వార్డులు, డివిజన్లు, నియోజకవర్గాల అవసరాలు ఏమిటి, మారుమూల ప్రాంతాల్లోని ఇబ్బందులు ఏమిటి? తదితర 75 అంశాలపై దృష్టిసారించేందుకే సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1,16,14,349 కుటుంబాలకు గాను ఆదివారం వరకు 58.3 శాతం (67,72,246) కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. నెలాఖరు నాటికి పూర్తిచేస్తామని వివరించారు. విద్యావేత్తలు, మేధావులు సహా అన్ని వర్గాల నుంచి సానుకూల స్పందన వస్తుంటే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం సర్వే అసత్య ప్రచారం చేస్తోందని పొంగులేటి మండిపడ్డారు. సంక్షేమ పథకాలు తొలగిస్తారంటూ గందరగోళానికి గురిచేస్తోందని విమర్శించారు. పేదలకు అందించే ఏ పథకాన్నీ సర్వే అనంతరం ఉపసంహరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని సూచించారు. కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత వివరాలు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. కర్ణాటకలో సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం గోప్యంగా ఉంచడంపై ప్రశ్నించగా అక్కడి విషయాలు పూర్తిగా తెలియవని మంత్రి చెప్పారు.

# మహారాష్ట్రలో ముగిసిన ప్రచారం.. రేపే పోలింగ్

## మహారాష్ట్రలో 2 కూటములకూ సవాలే

## ముగిసిన ప్రచారం.. రేపు పోలింగ్



హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగిసింది. బుధవారం జరిగే పోలింగ్‌పైనే దేశం దృష్టి కేంద్రీకృతమైంది. శివసేన(ఉద్దవ్ థాకరే వర్గం), ఎన్‌సీపీ(శరద్ పవార్), కాంగ్రెసతో కలిసి మహావికాస్ అఘాడీ పేరుతో పోటీ చేస్తుండగా, శివసేన(షిండే), ఎన్‌సీపీ(అజిత్‌పవార్), బీజేపీ కలిసి మహాయుతి పేరుతో పోటీ చేస్తున్నాయి. మహారాష్ట్రలోని 288 సీట్లలో బీజేపీ అత్యధికంగా 152 స్థానాలకు పోటీ చే స్తోంది. బీజేపీకి చెందిన మరో 19 మంది నేతలు ఎన్‌సీపీ, శివసేన టికెట్లపై పోటీ చేస్తున్నారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ- 59, ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన- 81 సీట్లకు పోటీ చేస్తున్నాయి. మహా వికాస్ అఘాడీ కూటమిలో కాంగ్రెస్ అత్యధికంగా 102, ఉద్దవ్ థాకరే నేతృత్వంలోని శివసేన- 96, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ- 86 చోట్ల పోటీ చేస్తున్నాయి. బీజేపీతో కాంగ్రెస్- 76 చోట్ల నేరుగా తలపడుతోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో కుల, మత రాజకీయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. హిందువులంతా కలిసికట్టుగా ఓటు వేయాలని, ఓట్లు చీలకూడదని బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసింది. ఏక్ హైతో సేఫ్ హై, బటేంగేతో కటేంగే పేరిట మోదీ, అమిత్ షా, యోగి ఇచ్చిన నినాదాలు ఈ ఎన్నికల్లో ప్రచారాంశాలయ్యాయి. అదానీ ఒక్కడికే అన్నీ దక్కాలని మోదీ భావిస్తున్నారని, అందుకే ఏక్ హైతో సేఫ్‌హై అని నినాదం చేస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికల ముందు మహిళల కోసం మహాయుతి కూటమి ప్రభుత్వం ప్రకటించిన లాడ్లీ బెహనా యోజన గేమ్ ఛేంజర్‌గా మారనున్నదని బీజేపీ అంచనా వేస్తోంది.

జార?ండ్‌లో చివరిదశలో భాగంగా 38 స్థానాలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. హేమంత్ సొరేన్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే నేతలు ధీమాగా ఉన్నారు.

**తెలంగాణ సరిహద్దులో ఇదీ పరిస్థితి**

తెలంగాణ సరిహద్దులో మహారాష్ట్రలోని నాందేడ్, యావత్‌మాల్, చంద్రాపూర్, గచ్చిరోలి జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల పరిధిలో మొత్తం 25 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నాలుగు జిల్లాల్లో తెలుగు వచ్చిన వారు ఎక్కువగా ఉండటంతో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎంవీఏ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మహాయుతి తరపున ఏపి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు. యవత్‌మాల్, చంద్రాపూర్, నాందెడ్ జిల్లాల పరిధిలోని కేళాపూర్, రాజురా, డిగ్రస్, కిన్వట్, వణి, చంద్రాపూర్, బల్లార్ష 7 నియోజక వర్గాలలో బీజేపీ, కాంగ్రెస్ కూటముల మధ్య పోటీ నువ్వానేనా అన్నట్లుంది. తెలంగాణ మాజీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రె పోటీ చేస్తున్న డిగ్రస్ నియోజకవర్గంలో కాంగ్రెసకు బీజేపీ నుంచి తీవ్రమైన పోటీ కనిపిస్తుంది.

**ఒక్కటిగా ఉంటే.. బాగుండేది అదానీయే!**

ముంబై, నవంబరు 18: ‘అందరూ ఒక్కటిగా ఉంటేనే భద్రత (ఏక్ హై తో సేఫ్ హై)’ అని మోదీ ఇచ్చిన నినాదాన్ని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. అందరూ ఒక్కటిగా ఉంటే బాగుండేది అదానీయేనన్నారు. వారిద్దరూ కలిసి ఉంటేనే.. ఇద్దరూ క్షేమంగా ఉంటారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగింపు చివరి రోజైన సోమవారం రాహుల్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ ఖజానా పెట్టెను తీసుకొచ్చారు. దానిని తెరిచి అందులో మోదీ, అదానీ కలిసి ఉన్న పోస్టర్‌ను తీసి చూపించారు. ముంబైలోని ధారవి పునర్నిర్మాణ ప్రాజెక్టును అదానీకి కట్టబెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనిపై బీజేపీ మండిపడింది. అదానీతో రాజస్థాన్, తెలంగాణల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాల మాటేమిటని నిలదీసింది. ‘తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారు రూ.12,400 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. రాజస్థాన్‌లో గత అశోక్ గహ్లోత్ ప్రభుత్వం రూ.46 వేల కోట్ల సోలార్ ప్రాజెక్టును అదానీకి కట్టబెట్టింది. మరి అదానీకి ఎవరితో లింకులున్నట్లు’ అని ప్రశ్నించింది.

## కర్ఫ్యూ ఉల్లంఘించి అల్లర్లు

**మణిపూర్‌లో మరింత క్షీణించిన పరిస్థితి**

**ప్రభుత్వ ఆఫీసులకు నిరసనకారుల తాళాలు**

**మణిపూర్‌కు అదనంగా 5 వేల బలగాలు**

ఇంఫాల్, న్యూఢిల్లీ, నవంబరు 18: మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితి మరింత క్షీణించింది. నిరసనకారులు సోమవారం కర్ఫ్యూను ఉల్లంఘించి యథేచ్ఛగా అల్లర్లకు పాల్పడ్డారు. జిరిబమ్ జిల్లాలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పిల్లల హత్యకు నిరసనగా కొకొమి(కోఆర్డినేషన్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ) గ్రూపునకు చెందిన కొందరి నేతృత్వంలో జనం ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేశారు. జిరిబమ్ జిల్లాలో హత్యకు గురైన బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ నిరసనకారులు ఇంఫాల్‌లోని చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోయి ప్రధాన గేటుకు తాళం వేశారు. సమీపంలోని పలు కార్యాలయాలకు ఇదేవిధంగా తాళాలు వేశారు. అలాగే కుకి మిలిటెంట్లపై సైనిక చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇంఫాల్‌లో కొకొమి చేపట్టిన ధర్నా మూడోరోజుకు చేరుకుంది. మరోవైపు మణిపూర్ ప్రభుత్వం సోమవారం నుంచి బుధవారం వరకు ఏడు జిల్లాల్లో ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వరుసగా రెండోరోజు మణిపూర్‌పై కేంద్ర, ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. మరో 5 వేలమంది పారామిలిటరీ సిబ్బందిని ఆ రాష్ట్రానికి పంపాలని నిర్ణయించారు. ఉన్నతాధికారులు ఆ రాష్ట్రంపై దృష్టి పెట్టి వెంటనే అక్కడ శాంతి భద్రతలను పునరుద్ధరించాలని ఆదేశించారు. ఇప్పటికే సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ ఏడీ సింగ్, ఇతర కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఉన్నతాధికారులు ఆ రాష్ట్రంలో మకాం వేసి ఉన్నారు. గత వారం పంపిన కేంద్ర సిబ్బందితో కలిపి మొత్తం 218 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఆ రాష్ట్రంలో ఉన్నాయి. కాగా జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) మణిపూర్‌లో తాజాగా చోటు చేసుకున్న హింసకు సంబంధించి మూడు కేసులను నమోదు చేసింది. జిరిబమ్ జిల్లాలో మహిళల హత్య.. సీఆర్‌పీఎఫ్ పోస్టుపై సాయుధ మూక దాడి.. బొరొబెక్రలో ఇళ్ల దహనం, ఒకరి హత్యకు సంబంధించిన కేసుల దర్యాప్తును ఎన్ఐఏ చేపట్టింది. మరోవైపు పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కాక ముందే ప్రధాని మోదీ కల్లోలిత మణిపూర్ రాష్ట్రంలో పర్యటించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మణిపూర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయాలని కోరింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మణిపూర్ కాంగ్రెస్ చీఫ్ కె. మేఘచంద్ర సింగ్, ఆ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జ్ గిరీష్ చోడంకర్‌లతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నవంబరు 25న పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాకముందే ఆ రాష్ట్రంపై జాతీయ స్థాయిలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 31 నుంచి మణిపూర్‌కు పూర్తిస్థాయి గవర్నర్ కూడా లేరని పేర్కొన్నారు. పాలనలో విఫలమైన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని హోం మంత్రి ఎందుకు రక్షిస్తున్నారని ప్రశ్నించారు.

## తుది మెరిట్ జాబితా ఇప్పుడే ఖరారు చేయం

**పీజీ మెడికల్ కౌన్సెలింగ్‌పై హైకోర్టుకు హెల్త్ వర్సిటీ హామీ**

మెడికల్ పీజీ అడ్మిషన్లకు సంబంధించిన తుది మెరిట్ జాబితాను ఇప్పుడే ఖరారు చేయబోమని కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సోమవారం హైకోర్టుకు హామీ ఇచ్చాయి. కౌంటర్ దాఖలు చేసే వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని తెలిపాయి. కొత్తగా తీసుకొచ్చిన స్థానికత నిబంధలనపై కౌంటర్ దాఖలు చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని కోరాయి. దాంతో గడువు ఇచ్చిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 25కు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 28న జీవో 148 జారీ చేసి.. వైద్య కళాశాలల్లో పీజీ ప్రవేశాల నిబంధనల్లో కొత్త అంశాలను జోడించింది. దీని ప్రకారం పీజీలో ప్రవేశం పొందాలంటే వరుసగా 4 సంవత్సరాలు ఎంబీబీఎస్ ఇక్కడే చదివి ఉండాలి. తెలంగాణ కోటా కింద ఇతర రాష్ట్రాల్లో చదివిన వారు కూడా తెలంగాణ స్థానికతకు అర్హులే. నాన్‌లోకల్ కోటాలో తెలంగాణలో చదివిన వారు మాత్రం స్థానిక కోటాకు అర్హులు కాదు. దీనిని సవాలు చేస్తూ దాదాపు వంద వరకు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుల ధర్మాసనం విచారణ చేపట్టింది.



## అమెరికా పోలీసుల అదుపులో అన్మోల్ బిష్ణోయ్

ముంబయి, నవంబరు 18: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్‌ను అమెరికాలోని కాలిఫోర్నియా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం అందింది. ముంబయిలోని బాంద్రాలో సినీహీరో సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద జరిగిన కాల్పులు, ఎన్‌సీపీ నాయకుడు బాబా సిద్దిఖీ హత్య కేసులో అన్మోల్ నిందితుడిగా ఉన్నాడు. దీనిపై దర్యాప్తు జరిపిన పోలీసులు పరారీలో ఉన్న అన్మోల్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంటును జారీ చేశారు. మరో రెండు క్రిమినల్ కేసుల్లో ఎన్ఐఏ కూడా విచారణ జరుపుతోంది. దాదాపు 20 క్రిమినల్ కేసులు ఉండడంతో అతడిని అప్పగించాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరింది.



## కార్తీక సోమవారం సందర్భంగా కర్రి సత్యనారాయణ రెడ్డి శ్రీమతి అచ్చియ్యమ్మ దంపతులు మరియు వెలగల దనరెడ్డి శ్రీమతి లీలావతి దంపతులు స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:18తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 24వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక సోమవారం సంద ర్భంగా కర్రి సత్యనారాయణ రెడ్డి(మాజీ ప్రెసిడెంట్)శ్రీమతి అచ్చియ్యమ్మ దంపతులు మరియు వెలగల దనరెడ్డి శ్రీమతి లీలావతి దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరియు కర్రి సత్య నారాయణ రెడ్డి శ్రీమతి అచ్చియ్యమ్మ దంపతులువారి కుమారుడు అచ్చిరెడ్డి శ్రీమతి జ్యోతి దంపతులు, వారి కుమార్తె అనూష,వారి కుమారుడు సంపత్ రెడ్డి, మరొక దాత వెలగల దనిరెడ్డి శ్రీమతి లీలావతి దంపతులు వారి కుమారుడు మణికంఠ కృష్ణారెడ్డి శ్రీమతి దేవి దంపతులు వారి కుమారుడు దనేశ్వర రెడ్డి మరియు ఇరు కుటుంబాల సభ్యులు బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.





## కొలిశెట్టి డిస్కాన్ 204 పల్నాడు జిల్లా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న... వైస్ గవర్నర్ లు భవిరిశెట్టి రామారావు, ముచ్చర్ల రామ కోటేశ్వరరావు

జనసముద్రంన్యూస్, నవంబర్ 18, పల్నాడు జిల్లా, కారంపూడి.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో వెంకటేశ్వర స్వామి పద్మావతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 204%ఖ% వాసవి క్లబ్ గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం డిస్కన్ మీటింగ్ లో ముఖ్యఅతిథి ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వేముల హజరత్తయ్య గుప్త అబ్జర్వర్ గా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బొడ్డు శ్రీనివాసరావు సభా వేదిక మీద సమక్షంలో గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం సెక్రెటరీ తవ్వ నాగమల్లేశ్వరరావు ట్రెజరర్ తొమందూరు నాగేశ్వరరావు వైస్ గవర్నర్ గజవల్లి పవన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అరవపల్లి సత్యనారాయణ, ఐఇసి ఆఫీసర్ కొత్త మాస విశ్వనాథం చేతుల మీదుగా వైస్ గవర్నర్లు భవిరిశెట్టి రామారావు, ముచ్చర్ల రామకోటేశ్వరరావు అవార్డులు అందుకోవడం జరిగింది. అదేవిధంగా కారంపూడి వాసవి క్లబ్స్ చేసిన కార్యక్రమాలకు అధ్యక్షులు కర్నాటి నరసింహారావు ప్రధాన కార్యదర్శి ఆతుకూరి భాస్కర్ ట్రెజరర్ వెచ్చ మహేష్ కు అవార్డుల అందించడం జరిగినది.



## విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలి

### ఏపీ మోడల్ స్కూల్ తల్లిదండ్రుల సమావేశంలో ప్రిన్సిపాల్ శివ శంకర్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 17

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎక్కువగా చదువు పైనే మక్కువ చూపాలని కళాశాల ప్రిన్సిపల్ శివ శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం 10వ తరగతి విద్యార్థుల పేరెంట్స్ మీటింగ్ లో ఆయన అన్నారు. 10వ తరగతి విద్యార్థులు సబ్జెక్టు వారీగా అన్ని సబ్జెక్టులు సులభంగా పరీక్షలు రాసే విధంగా అధ్యాపకులు తీర్చిదిద్దాలి.స్టూడెంట్స్ చదువు విషయంలో స్కూల్లో చెబుతున్న క్లాసులు ప్రతి విషయము పేరెంట్స్ కు తెలియజేశారు. అదేవిధంగా ఇంటిదగ్గర స్టూడెంట్స్ పైన చదువు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతితల్లిదండ్రులకు తెలియ జేశారు. ఎస్ఎంసి చైర్మన్ యనమల మని మాట్లాడుతూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమానికి టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పిల్లలతో పని చేయిస్తున్న గౌతమ్ హై స్కూల్ యాజమాన్యం

### కొడవండ్లతో మా ఇంటి వద్దనే పని చేయించము అంటున్న తల్లిదండ్రులు

### రహదారిపై పిల్లలు పని చేస్తుంటే ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత





రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంన్యూస్ నవంబర్ 17 అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం రామాపురం నుండి లక్కిరెడ్డిపల్లి రోడ్డుమార్గాన గౌతమ్ హైస్కూల్ ప్రైవేటు విద్యా సంస్థ విద్యార్థిని విద్యార్థులు స్కూల్ గేటు ప్రధాన రహదారి ప్రక్కన చిన్నారులతో యాజమాన్యం వారు స్కూల్ విద్యార్థి విద్యార్థులతో కంప , చెత్త పిచ్చి మొక్కలు తొలగించడం చెపిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు షఫీ తో (చరవాణి )లోఉపాధ్యాయులతో వివరణ అడుగగా పొంతన లేని సమాధానములు చెప్పడము, పిల్లల్తో కొడవళ్ళు పనిముట్లు ఇచ్చి పిచ్చిమొక్కలు తొలగించమని పిల్లలు చేతులకు కాళ్ళకు కొడవలి తగిలితే ఎవరు బాధ్యత వహిస్తారు? పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు లేదా బయటి కూలి పని చేసేవారితో చెపించు కోవలసిన పనులు విద్యార్థులతో పనులు చేపించి వారి చదువుకు ఆటంకము కలిగిస్తున్నారు.ప్రధాన రహదారి ప్రక్కన వాహన చోదకులు తో పిల్లలకు రక్షణ కల్పించాలని,పై అంశములు మండల విద్యాశాఖాధికారి పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు హాని కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## బదిలీపై వెళ్తున్న సబార్డినేట్ వినోద్ బాబును సత్కరించిన మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది.

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, నవంబర్ 18 .పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ వినోద్ బాబు బదిలీపై వెల్దుర్తి మండలం నుండి మాచర్ల కు వెళుతున్న సందర్భంగా వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది. ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ డి. ప్రసాదరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బందితో అనుకూలంగా నడుచుకుంటూ పని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో స్నేహపూర్వకంగా గౌరవంగా స్పందిస్తూ ఎప్పుడు చెరగని చిరునవ్వుతో స్పందిస్తారని ఆయన తెలిపారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది. మాట్లాడుతూ కార్యాలయంలో ప్రతి ఒక్కరిని తమదైన శైలితో స్పందిస్తూ ఆకట్టుకుంటారని తెలియజేశారు. అలాగే ఇదే ప్రవర్తనను బదిలీపై వెళు తున్న మాచర్ల కార్యాలయంలో కొనసాగించాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి. ప్రసాద్ రావు, ఏ ఇ పి ఆర్ శ్రీనివాసరెడ్డి, ఏ ఇ ఆర్ డబ్ల్యూ ఎస్ బాబు నాయక్, ఏ పి యం వెలుగు అంజి నాయక్, ఎం ఇ ఓ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే గడిగోటు మోహన్ రెడ్డి

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 17

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దినపాడు గ్రామం వడ్డేపల్లిలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేక పూజలు నిర్వహింపజేసారు. గ్రామస్తులు మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డినీ దుశ్శాలవాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నరసరాజు, సుబ్బరాయుడు, రామాంజులు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.





## పామిడిలో టీడీపీ సభ్యత్వ నమోదును చేయిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా

జన సముద్రం న్యూస్ నవంబర్18 ( పామిడి )

పామిడి పట్టణం నందు ఉన్న 10 వార్డులలో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకి పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేసి చేపించిన మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా రాముడు ఇంచార్జ్ బొమ్మను ఈశ్వర్ సూచనలు మెరకు పామిడి పట్టణం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, వెంకటరమణ, పదో వార్డ్ బూత్ ఇంచార్జ్ గాది లింగేశ్వర, కబీర్,స్టోర్ డీలర్ సుంకప్ప, స్టోర్ డీలర్ శ్రీనివాసులు, హమాలీ గోపాల్, ముని దాస్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.



## భక్త కనకదాసు కు నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ నవంబర్ 18 ( పామిడి ) అమరావతి అసెంబ్లీ లాబీలో సోమవారం రోజున భక్త కనకదాసు, 537వ జయంతి సందర్భంగా నివాళులులు ఆర్పిస్తున్న, గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం,మరియు రాయదుర్గం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, డాక్టర్ పార్థసారథి. తన గాణామృతతో దేవుణ్ణి మెప్పించిన మహ నీయుడు కనకదాసు అని కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, కొనియాడారు. ఆయన బోధనలు అందరికీ శిరోధార్యం అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు.



APMDC
The Andhra Pradesh Mineral Development Corporation Limited
(A Govt. of Andhra Pradesh Undertaking)

MANAGING DIRECTOR

| Sl. No. | Name | Designat |
|---|---|---|
| 116 | HARI MANGAL SAHU | Office Boy |
| 117 | A. Srinivasa Reddy | DM (Geology) |
| 118 | C. Anil Kumar | Assistant Mar |
| 119 | Yaddanapudi Rajasekhar | Jr.Asst.Gr.II |
| 120 | Y. Muddu Krishna | Jr.Asst.Gr.II |
| 121 | Dakoji Satish | Jr.Asst.Gr.II |
| 122 | D. Vijay Kumar | Jr.Asst.Gr.II |
| 123 | Pikkili Hemanth Kumar | Jr.Asst.Gr.II |

## వైసీపీ గవర్నమెంట్ లో123 మంది రికమండేషన్ కాండేట్లు...!!టిడిపి గవర్నమెంట్ లో తొలగింపు

### రికమండేషన్ తో చేరిన ఉద్యోగస్తులను తొలగింపు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 18 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోనే ఓబులవారిపల్లి మండలంలో మంగంపేట పంచాయతీ ఏపీ ఎం డి సి సమస్త నందు 2019 నుండి రికమండేషన్ తో అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులని ఏపీఎండిసి సంస్థ కొంతమందిని తొలగించడం జరిగినది అందులో రికమండేషన్ చేసిన వ్యక్తులు1:- వైయస్ భారతి2:- విజయ్ సాయి రెడ్డి3:- అవినాష్ రెడ్డి కడప ఎంపీ4:- మిథున్ రెడ్డి రాజంపేట ఎంపీ5:- ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు రైల్వే కోడూర్6:- డైరెక్టర్ వీర ప్రతాపరెడ్డి7:- పిఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ8:- ఓ ఎస్ డి మరియు సి ఎం ఓ9:- హైకోర్టు రిటైర్డ్ జడ్జివీరు 9 మంది రికమండేషన్ తో చేరినటువంటి వ్యక్తులలో కొంతమందిని మాత్రమే తొలగించడం జరిగిందని గుసగుసలు వినబడుతున్నాయి అంతేకాక ఇంకను 200 మంది ఉన్నట్లుగా స్థానికులు చెప్పుకుంటూ ఉన్నట్టు తెలుస్తుంది..మరికొన్ని పూర్తి వివరాలతో రేపు సంచికలో తెలియజేయడం జరుగుతుంది..



## పామిడిలో ఘనంగా కేదారేశ్వర స్వామి వ్రతాన్ని ఆచరిస్తున్న భక్తులు

జనసముద్రం న్యూస్ నవంబర్18 ( పామిడి )

పామిడి పట్టణ, ప్రాంతంలో వెలసిన భోగేశ్వర స్వామి దేవాలయం లో వివిధ గ్రామాలనుండి తరలి వచ్చిన భక్తులు కేదారేశ్వర స్వామి వ్రతాన్ని ఆచరించారు. "నోముల పండుగ "పేరుతో ఈవ్రతం కార్తీకమాసంలో మూడవ సోమవారం నాడు అధిక సంఖ్యలో మంది భక్తులు ఆచరిస్తారు.స్వామి వారి సంకల్ప పూజలు చేసినవారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం అనంతరం 21గ్రంధులు గల పట్టుదరాలు చేతికి పూజ ప్రతిఫలంగా ధరించారు. ఈ వ్రతం చేయుట వలన కుటుంబ సుఖ సంతోషాలతో ఉంటుందని చెప్పారు.

## సుజిత యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్న సమర్పణ



రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 18

ఆరెల సుజితయాదవ్ పుట్టినరోజు సందర్భంగా రైల్వే కోడూర్ నియోజకవర్గం , రైల్వే కోడూరు మండలం తుంగావాండ్లపల్లి గ్రామ వాస్తవ్యులు ఆరెల ఆదిల క్షమ్మ, ఆరెల రామచంద్రయ్య దంపతుల ముద్దుల కుమార్తె ఆరెల సుజిత యాదవ్ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయమునందు వారి కుటుంబ సభ్యులు చెల్లెలు ఆరెల.సిరి,తమ్ముడు ఆరెల కార్తీక్, తాతయ్య ఆరెల వెంకట నరసయ్య, నాయనమ్మ ఆరెల నాగమ్మ, మేనత్త లక్ష్మమ్మ, బావ లక్ష్మీకర్, జీవనజ్యోతి ఆనంద నిలయం ద్వారా పేదల ఆకలి తీర్చుటకు ఒక రోజుకు మూడు పూటలా సరిపడా నిత్యవసర సరుకులను జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె సంధ్య సూపర్ మార్కెట్ ద్వారా సరుకులను అందించి ఎంతోమంది పేదల ఆకలి తీర్చిన ఆరెల సుజిత యాదవ్ పుట్టినరోజు వేడుకలు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయమునందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ సుజిత్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమ నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన సుజిత యాదవ్ మేనమామ మేనత్త రాజా యాదవ్ శ్రీలక్ష్మి, రాజ యాదవ్ కుటుంబానికి ప్రత్యేక అభినందనలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం బృందం ఇలాగే ఎవరైనా పుట్టినరోజులు జరిపించదలచిన వారు ముక్కావారి పల్లె క్రాస్ రోడ్డు నందు, ఖాదర్ బాషా జనరల్ స్టోర్ ద్వారా గాని, సంధ్య సూపర్ మార్కెట్ ద్వారా గాని నిత్యవసర సరుకులు అందించి అన్నదానం జరిపించుటకు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755, 9014184279,9030068619.



## వెల్దుర్తి మండల జర్నలిస్ట్ ల అపూర్వ కలయిక

జనసముద్రంన్యూస్, నవంబర్ 18, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం. మండలంలో వివిధ ఛానెల్స్, దినపత్రిక లలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లు సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లో కలుసుకోవడం జరిగింది. ఈ కలయిక లో కాకతీయ న్యూస్ వెల్దుర్తి మండల రిపోర్టర్ పి.చంద్రశేఖర్, ఆంధ్రప్రభ మండల రిపోర్టర్ ఆచారి, జనసముద్రంన్యూస్ దినపత్రిక రిపోర్టర్ బి.హనుమంతరావు, ఎన్డీపి సూర్య రిపోర్టర్ శ్రీకాంత్, పల్నాడు ప్రజానాడి రిపోర్టర్ పి.ప్రేమ్ కుమార్, ఐయన్ బి రిపోర్టర్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.



## కనకదాసు జయంతి
## ఉత్సవాలు లో పూలగుట్ట పల్లి కురుబ యూత్

జన సముద్రం న్యూస్,18 నవంబర్,గుంతకల్.

కనకదాస్ జయంతి కర్నాటకకు చెందిన మహాన్, కవి మరియు హరీదాస సంప్రదాయంలో ప్రముఖ భక్తుడైన కనకదాసుకు నివాళిగా జరుపుకునే ప్రత్యేక దినం. ఈ జయంతి ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో బహుళాష్టమి, నవంబర్ నెలలో పూలగుట్ట పల్లి కురుబ యూత్ కనకదాస్ విగ్రహానికి పూజలు నిర్వహించారు.




## ఏపిఎస్ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్ల కొరత

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 18 జనసముద్రం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్లు 1,275, కండక్టర్లు 789 మంది కొరత ఉందని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ ఏపిఎస్ఆర్టీసీ లో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకు రావడానికి చర్యలు వేగంగా తీసుకుంటున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో బస్టాండులు ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పోగొట్టుకున్న బంగారు గొలుసు అప్పగింత

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 18,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో గొలిశెట్టి సత్యనారాయణకు పోగొట్టుకున్న బంగారు గొలుసును అందజేస్తున్న ఎస్ఐ వి.చంద్రశేఖర్ పోగొట్టుకున్న బంగారు గొలుసును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రికవరీ చేసి బాధితునికి అందజేసి పోలీసు శాఖ ప్రశంసలు పొందింది. వివరాల్లోకి వెళితే కొయ్యలగూడెంకి చెందిన గొలిశెట్టి ఉషారాణి అనే ఆమె మహిళ సోమవారం సెంటర్లోవున్న స్వీట్ షాప్ కు వచ్చి ఇంటికి తిరిగి వెళుతుండగా మెడలోని సుమారు మూడు కాసుల బంగారు గొలుసు(నల్లపూసల తాడు) జారవిడుచుకుంది. అయితే పోయినటువంటి బంగారు గొలుసు కొయ్యలగూడెం కి చెందిన మరో మహిళ ఆకుల లక్ష్మికి దొరికింది. ఇంటికి వెళ్లి చూసుకున్న లక్ష్మి గాబరాగా స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేసింది. వెంటనే చర్యలకు ఎస్ఐ వి చంద్రశేఖర్ ఈ కాప్ కానిస్టేబుల్ సిహెచ్ గణేష్ తో విచారణ చేపట్టారు. సెంటర్లో ఏర్పాటు చేసిన సీసీ పుటేజీలను పరిశీలించగా దొరికిన బంగారు గొలుసు తీసుకున్న మహిళలను గుర్తించి రికవరీ చేసి అనంతరం బాధితురాలి భర్త సత్యనారాయణకు దానిని అందజేశారు. సందర్భంగా పోలీసు శాఖను ఉన్నతాధికారులు ప్రజలు ప్రసంశించారు.

# కార్తీక సోమవారం వేళ.. భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.18.

కార్తీకదీపం పూజలు చేస్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు..భక్తులు పరమ పవిత్రంగా భావించే కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా పట్టణంలోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి దేవాలయాల్లో వేద పండితులు స్వామివారికి విశేష అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించగా..వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గుడివాడలోని ప్రధాన ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం.. శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం.. శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం.. శ్రీ రామలింగేశ్వర దేవాలయల్లో తెల్లవారుజాము 4 గంటల నుండి నిరంతర దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయాల్లో దీపాలు వెలిగిస్తూ పూజలు నిర్వహించుకునే మహిళా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని దేవాదాయ శాఖ అధికారి కందుల గోపాలరావు మీడియాకు తెలియజేశారు.



# మైలపల్లి మార్గోపల్లి పోల్లోపల్లి గ్రామాలలో అర్హులైన వారికి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఐ

చిట్వేల్ నవంబర్ 18 జనసముద్రం చిట్వేలు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య.రైతు సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులు తిప్పన ప్రసాద్. ఆధ్వర్యంలోచిట్వేలి మండల పరిధిలో నిరుపేద అయినటువంటి ఇంటి స్థలం లేని వారిని అందరిని కలుపుకొని. మార్గోపల్లి సచివాలయం. పోల్లోపల్లి సచివాలయం. మైలపల్లి సచివాలయాలను ఇంటి స్థలాలకు అర్హులైన పేదవారితో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేసి పంచాయతీ సెక్రెటరీలకు ఇంటి అప్లికేషన్లో అందజేయడం జరిగినదిఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య. తిప్పన ప్రసాద్ మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పల్లెల్లో ఒకటిన్నర సెంటు. పట్నాల్లో ఒక చెట్టు ఇంటి పటాలు ఇవ్వడం జరిగినదిఆ స్థలము బాత్రూంకు. వంట రూమ్ కు మాత్రమే సరిపోతుందని ఎవరు కూడా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేదు. అందువలన ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా ప్రజలను గమనించి పల్లెల్లో మూడు సెంట్లు. పట్టణంలో రెండు సెంట్లు స్థలం మంజూరు చేసి ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇచ్చి. కమ్మి. సిమెంటు. ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇచ్చి పేదలను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా తెలియజేస్తున్నాంలేరు పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. మరియు బి కే యం యు ఆధ్వర్యంలో మండల తాసిల్దార్



కార్యాలయాన్ని ఇంటి లబ్ధిదారులతో ముట్టడిస్తామని హెచ్చరిక చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పోలి దేవి. వెంకటసుబ్బమ్మ. పెంచలమ్మ. శ్రీను. పుల్లయ్య. అన్ని పంచాయతీల్లో లబ్ధిదారులు పాల్గొన్నారు






## కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ దాతల సహాయంతో 300 మందికి భోజనాల పంపిణీ కార్యక్రమం

జన సముద్రం న్యూస్, నవంబర్ 18.పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతలు శ్రీ వెంకటేశ్వర ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ చల్లా వీర్ల వరప్రసాదరావు, మరియు దేవరశెట్టి శ్రీనివాసరావు బండారు వీరేశ్వర రావు ఫైనాన్స్ దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ నిర్వహించడం జరిగినది ఈ నారాయణ సేవా కార్యక్రమంలో ఫైనాన్స్ వారు అత్తులూరి వెంకటనారాయణ, చల్లా భాను ప్రసాద్ స్వామి, అన్నపురెడ్డి వెంకటేష్, జి గోప లింగరాజు , అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, గుండా వెంకటేశ్వర్లు, కందుకూరి వెంకటేశ్వర్లు, ఊటుకూరి వాణి, కందుకూరి దేవి, ఆత్మకూరి లక్ష్మీ వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ బవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చింతల శారద, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తనకు పదవి కేటాయించిన
## నాయకులకు ధన్యవాదాలు తెలిపిన సాతులూరి కుమార్

జనసముద్రం న్యూస్, నవంబర్ 18, మాచర్ల.

ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేట్ పోస్ట్ కి సిఫార్సు చేసిన మాచర్ల ఎమ్మెల్యే గౌరవనీయులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి , యరపతినేని శ్రీనివాసరావు రావు తో పాటు పల్నాడు జిల్లాలో ఉన్న మిగతా 5 గురు ఎంఎల్ఏ లు, గౌరవ నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ కి మనస్ఫూర్తిగా సాతులూరి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాక్షస ప్రభుత్వంలో నాతో పాటు ప్రయాణం చేసిన నా యొక్క దళిత రక్త బంధువులకు, మరియు నాకు వెన్నంటే ఉండి, నన్ను ప్రోత్సహిస్తూ సహకరించిన పల్నాడు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గాలలోని వివిధ వర్గాల ప్రజలు ,నాయకులకు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. నాకు నామినేట్ పోస్ట్ ఎంపిక చేసిన పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవ గొట్టిపాటి రవికుమార్,నారా లోకేష్, పవన్ కళ్యాణ్ , గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా నా పైన మీ యొక్క ఆశీర్వాదాలు, దీవెనలు ఎల్లప్పుడు నాపై ఉండాలని నిండు మనసుతో మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని అన్నారు.



## వారోత్సవాల పోటీలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 18,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం శాఖా గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం.జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. లైబ్రరియన్ యు రాముడు ఆధ్వర్యంలో వివిధ స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఈ పోటీలను ఏర్పాటు చేశారు. మొత్తం 74 మంది విద్యార్థులు పాల్గొన్నారని 20వ తేదీ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఇప్పటివరకు వివిధ అంశాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం నిర్వహిస్తామన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపుకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాల్సిందిగా ఆమె కోరారు.

## చిట్వేల్ కొత్త ప్రభుత్వ ఆసుపత్రి కట్టారు రోడ్డు మరిచారు



చిట్వేల్ నవంబర్ 18 జనసముద్రం

చిట్వేల్ మండలంలో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు చిన్న వానకే మట్టి రోడ్డు కావడం వల్ల చిన్నవానకే మనుషులు కానీ వాహనాలు కానీ ఆ బురదలో పోవటానికి చాలా కష్టం లోపల కోటర్స్ కూడా ఉండటం వలన కోటాస్ లో ఉన్న ఫ్యామిలీలు అదే రోడ్డు మార్గాన బయటికి రావాలి వారు నిత్యవసర సరుకులకు మరి ఇతర పనులకైనా ఆ రోడ్డు మార్గమే గుండా రావాలి దానివలన వాన పడితే చాలు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనము పోయే దారి ఇలా తయారవుతే ఇక్కడ నివసించే వారికి ఆసుపత్రికి వచ్చే వారికి చాలా ఇబ్బందిగా ఉంది ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు మీద శ్రద్ధ పెట్టి త్వరగా సిమెంట్ రోడ్డు వేయాలని ప్రజలు కోటర్స్ లో నివసించే ఫ్యామిలీలు కోరుకుంటున్నారు



## వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన డిఎస్పీ జగదీష్
## ఎస్సై సమందర్ వలి ని అభినందించిన డిఎస్పీ జగదీష్

జనసముద్రంన్యూస్ ,వెల్దుర్తి, నవంబర్ 18 .

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని పోలీస్ స్టేషన్ ను గురజాల డిఎస్పి బి. జగదీశ్ సోమవారం సాధారణ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లు చోరీ కేసులను చేదించడమే కాక, వెల్దుర్తి మండల ప్రజల శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన విధిని సక్రమంగా నిర్వహించినందుకు గాను ఎస్సై షేక్ సమందర్ వలిని డిఎస్పీ అభినందించారు. అలాగే ప్రజాస్వామ్యంలోనే నాలుగో స్తంభంగా పిలువబడుతున్న మీడియా రంగంపై జరుగుతున్న దాడుల గురించి సమాచారం అందజేసిన తక్షణమే చర్యలను ప్రారంభిస్తామని డిఎస్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కానిస్టేబుల్స్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ మహిళా మణులకు విజ్ఞప్తి

### అధైర్య పడొద్దు సంస్థ మీకు అండగా ఉంటుంది.

### చైర్మన్ అండ్ ఫౌండర్ స్వర్ణలత.




గోకవరం. జన సముద్రం న్యూస్ నవంబర్ 18

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో వివిధ విభాగాలలో మహిళలకు స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ స్వర్ణలత విజ్ఞప్తి. స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా శిక్షణ పొందిన మహిళ లకు సంస్థ తరపున చిన్న విజ్ఞప్తి చేస్తున్నాం. సంస్థ తరపున పెద మహిళలను గుర్తించి వారికి ఆర్థిక పరంగా నిలుదొక్కు కోవాలని ఉద్దేశంతో కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వీటిని రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా నిర్వహించాము. ఇటీవల జరిగిన కొన్ని ఇబ్బందులు కారణంగ మాకు రావలసిన సంగమాస్ సంస్త నుంచి నిధులు ఆటంకం వలన అనుకున్న సమయానికి మహిళలకు సకాలం లో కుట్టుమిషన్లు అందించలేక పోయినందుకు చింతిస్తున్నాం. ఏ ఒక్కరు ఆందోళన చెందవద్దు, ఆ ధైర్యం చెందకండి ప్రతి ఒక్కరికే సంస్థ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి పొందు కోవడం కోసం కుట్టు మిషన్లు అందించడం జరుగుతుంది. కేవలం 2024 డిసెంబర్ చివర నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ మీ గ్రామాలలో మా సంస్థ తరపున కుట్టు మిషన్లు అందించే విధంగా సమాచారం మీ టీచర్ల ద్వారా తెలియ పరచటం జరుగుతుంది. కాబట్టి అంతవరకు కొంచెం సహనం ఓర్పుతో ఉండి ఆర్థికంగా మీరు ఎదగాలని ఆశిస్తున్నాము, ఎప్పటికీ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో అడుగులు ముందుకు వేస్తున్న స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ చైర్మన్ అండ్ ఫౌండర్ మరియు మీలో ఒక మహిళగా ఉంటున్న స్వర్ణలత విజ్ఞప్తి మన నుంచి మేము మీకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహాయకారిగా మీ అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామని మరొక్కసారి పేరుపేరునా ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం.



## బాలల భవిష్యత్ అందరి బాధ్యత.

పుల్లల చెరువు,నవంబర్18 (జనసముద్రం న్యూస్) బాలలకు ఉజ్వల భవిష్యత్ అందించే బాధ్యత అందరిపై ఉందని ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ శామ్యూల్ అన్నారు.మండలంలోని యాండ్రాపల్లి సచివాలయంలో బాలల ఉత్సవాలను సోమవారం నిర్వహించారు.బాలల హక్కులను పరిరక్షించాలని,బాలలంతా పాఠశాలల్లో నే ఉండాలన్నారు.బాలలను కార్మికులుగా మారిస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్లపల్లి.లక్ష్మీ నరసమ్మ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.కేకు కట్ చేసి చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ, ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు పెరిగేలా అవకాశాలు కల్పించాలని,బాలల హక్కులను రక్షిస్తూ,వారిభావిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని,నేటి బాలలే రేపటి పౌరులని వారిని తీర్చి దిద్దాల్సిన భాద్యత అందరిదన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ,అంగన్వాడీ సూపర్ వైజర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కాశ్రయకర్తలు, ఏఎన్ ఎం,గ్రామస్థులు,విద్యార్థులు పాల్గొన్నారు.



జన సముద్రం న్యూస్ నవంబర్ -18-2024 కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో మల్లన్న స్వామి ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ పాతాళ గంగలో పుణ్యక్షేత్రాలు ఆచరిస్తున్న భక్తులు గంగాధర మండపం క్షేత్రంలో పలుచోట్ల కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తజనం భక్తుల రద్దీ దృష్ట్యా స్వామి వారి అలంకరణ దర్శనానికి శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి 6-7 గంటల సమయం



## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి - వక్తలు

జనసముద్రంన్యూస్, నవంబర్ 18, నర్సరావుపేట.

పల్నాడు జిల్లా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బరంపేటలో ఉన్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వాళ్లకు ఐ డ్రాప్స్ ఇవ్వటం జరిగింది.కంటి అద్దాలు అవసరమైన వాళ్లకు కళ్ళజోళ్ళలో రాయితీ ఉంటుందనీ తెలిపారు.ఈ మెడికల్ క్యాంపులునరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు వివిధ పాఠశాలలలో మరియు ఆయా కళాశాలలలో మాక్సివిజన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఫ్రీ ఐ టెస్టింగ్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్లు కోలిపాక చంద్ర శేఖర్, షేక్ అబ్దుల్ గఫర్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మేళ్లచెరువు సుమిత్ర కుమార్,రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్,కంటి వైద్యులు యం.చెంచు రెడ్డీ, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ యస్.కె.జిలానీ మాలిక్,పాఠశాల హెడ్ మాస్టర్ డి.తావుర్య, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంప్ లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది తో కలిపి షుమారు 400 మందికి కంటి వైద్య పరీక్షలు చూపించుకున్నారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని, చీకట్లో సెల్ ఫోన్ చూడరాదని, తల్లిదండ్రులు,గురువులు చెప్పినా మాటలు శ్రద్ధగా వినాలని,ప్రతి ఒక్కరూ తోటి వారితో స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని,రోటరీ క్లబ్ వారు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ, భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వక్తలు సూచించారు.

## మహేశ్వరం మండల వాసికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి.

### మహేశ్వరం మండలానికి పదవులు వచ్చేవరకు పోరాడుతాం.

### కె ఎల్ ఆర్ ఏకపక్ష నిర్ణయం తో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం.

### మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణా నాయక్, పాండు నాయక్, విఠల్ నాయక్.



మహేశ్వరం, నవంబర్ 18, జన సముద్రం న్యూస్: మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహేశ్వరం మండలం లోని ఎస్టీ నాయకులకే ఇవ్వాలని మహేశ్వరం మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు కృష్ణా నాయక్, పాండు నాయక్, విఠల్ నాయక్ లు అన్నారు. సోమవారం మన్ సాన్ పల్లి చౌరస్తాలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 8, 9 నెలల నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహేశ్వరం మండల వాసులకు ఇస్తామని చెప్పి తీరా చూస్తే కందుకూరుకు కేటాయించడం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులకు తీరని అన్యాయం వాటిల్లిందని వారు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పార్టీ నిర్మాణంలో కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు వారు వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహేశ్వరం ఎస్టీ నాయకులకు అన్యాయం జరుగుతే మహేశ్వరం మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఒక్కరు మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీకి మా గిరిజనుల సహకారం అవసరం లేదా అని వారు ప్రశ్నించారు. ఏది ఏమైనా ఈసారి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహేశ్వరం మండలానికి కేటాయించాలని వారు పట్టుపట్టారు. గతంలో ఎన్నో మార్లు కందుకూరు మండలానికి చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం మండలానికి చైర్మన్ పదవిని ఇస్తానని చెప్పి మాట తప్పాడని, ఈ కక్ష సాధింపు ధోరణిని విడనాడాలని వారు తెలిపారు. కె ఎల్ ఆర్ ఏకపక్ష నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వారు అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకంపై నిర్ణయాలు తీసుకుంటే మా గిరిజన సంఘం నాయకుల అభిప్రాయాలను తీసుకోవాల్సింది పోయి ఏకపక్షంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. మహేశ్వరం మండలానికి చెందిన ఎస్టీ నాయకునికి మార్కెట్ పదవి చైర్మన్ ఇవ్వాలని లేకపోతే మహేశ్వరం కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితే అని వారు హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నిలబడితే ఆయనను చిత్తుగా ఓడించేందుకు కంకణం కట్టుకుంటామని వారు హెచ్చరించారు. మహేశ్వరం మండలంలోని గిరిజన నాయకులను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారు కానీ మమ్ములను అధికారంలో భాగస్వాములు చెయ్యర అని వారు ప్రశ్నించారు. మహేశ్వరం మార్కెట్ చైర్మన్ పదవిని మహేశ్వరం మండల వాసులకు ఇవ్వాలని లేకపోతే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ను త్వరలో కలిసి మహేశ్వరంలో జరుగుతున్న పరిణామాలను వారికి తెలియజేసి మా కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ నాయక్, బిచ్చా నాయక్ పాల్గొన్నారు.

## చింతపల్లి మండల సిపిఐఎం కార్యదర్శిగా వుండుగుంట్ల రాములు



నవంబర్ 18 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)పాల్గొన్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం చింతపల్లి మండల సిపిఐఎం కార్యదర్శిగా కుర్మపల్లి గ్రామానికి చెందిన వుండుగుంట్ల రాములు సోమవారం జరిగిన పార్టీ మండల మహాసభలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ... మాట్లాడుతూ,భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకి విముక్తి కోసం, నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని అన్నగారిన వర్గాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నగారిన వర్గాల హక్కుల కోసం,ప్రజా సమస్యల పరిష్కార కోసం,సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని,ప్రజలందరికీ న్యాయం జరగాలని, త్యాగాలు చేసి అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై చిన్ననాటి నుండి పోరాటాలలో పాల్గొంటున్నామని ఆయన తెలిపారు.అనంతరం మండల కార్యదర్శి వుండుగుంట్ల రాములు మాట్లాడుతూ... మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందడం కోసం ప్రజల అందరితో కలసి ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల అప్పుడు ప్రభుత్వం అనేక వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, ఎండి సర్దార్,ఆరెకంటి పెద్దయ్య, కడారి బాలయ్య, పోలోజు బ్రహ్మం, చలి చీమల కోటేష్, చిరసవాడ శీను, బచ్చవోని వెంకటయ్య, కడారి కృష్ణయ్య, దండేకర్ ఈశ్వర్ జి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల దేవస్థానం నూతన

## కార్య నిర్వహణ అధికారిగా నియమితమైన చంద్రశేఖర్ ఆజాద్

జన సముద్రం న్యూస్( శ్రీశైలం)నవంబర్-18-2024

ఆలియా పరిపాలన భవనంలో ఇంచార్జ్ ఈవో చంద్రశేఖర్ రెడ్డి నుండి అధికారి బాధ్యతలు స్వీకరించిన నూతన ఈవో బాధ్యతలు స్వీకరణకు ముందుగా స్వామి అమ్మవారి దర్శించుకున్న నూతన యువ చంద్రశేఖర్ ఆజాద్ కి శుభ అభివందనాలు పలువురి బాగాది పతులు సిబ్బంది స్వామి అమ్మవారు అనుగ్రహంతో తణుకు మరోసారి కార్య నిర్వహణ అధికారి బాధ్యతలు లభించింది అన్న నూతన ఈవో2013 2014 శ్రీశైల దేవస్థానంలో కార్యనిర్వహణ అధికారిగా పనిచేసిన చంద్రశేఖర్ ఆజాద్

## సమగ్ర సర్వే పై జనంల్లో బిన్నాభిప్రాయాలు...

## ఒక్కో ఇంటి డాటా తీసీకునేందుకు ఎన్యుమరేటర్కు గంట సమయం:



కంగ్టి(జన సముద్రం న్యూస్) నవంబర్18:-

కంగ్టి:తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల ఘణన తెలుసుకొని వారికి ఆర్థిక సామాజిక ఇతర వివరాలు తెలుసుకోవాలని బావించినా క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేటర్ లకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది కంగ్టి మండలంలో 15,141 కుటుంబాలకు ఈ నెల 18కి నుండి 20వరకు కుటుంబ సర్వే చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించారు మండల కేంద్రంలో సోమవారం సర్వేకు 106 సిబ్బంది,10 మంది సూపర్ వైజర్ ఎప్పటికప్పుడు సర్వేను పరిశీలించారు. 76 విషయాలపై గణన చేయవల్సి ఉండగా కొంత మంది వారి కులాలు చెప్పడంలో తడబడుతున్నారు. వారి ఆదారు నెంబర్ లు ఇవ్వడానికి కూడా ససేమిరా అంటున్నారు. ఆర్థిక విషయాల్లో, ఉద్యోగ విషయాలలో తప్పులు చెబుతున్నట్లు సమాచారం. బ్యాంకు ఆ వివరాలు ఇచ్చేందుకు ససేమిరా సహకరించడం లేదని తెలుస్తుంది. ఎన్యూమరేటర్ లు ఒకటి,రెండు ఇండ్లు సర్వే చేసే సరికే వారు అలిసిపోయే పరిస్థితి కనబడుతుంది. ఏది ఏమైనా సర్వే పూర్తి అయ్యే సరికి వారికి నరకం చూడాల్సి వస్తుందని అని సర్వే సిబ్బంది చర్చించుకుంటున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్ జైపూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బెజ్జాల మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ అన్నారు సోమవారం రోజున డీసీఎంఎస్ ఆధ్వర్యంలో బెజ్జాల గ్రామపంచాయతీ పరిధిలోఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యం క్వింటాల్ కు ఏ గ్రేడ్-2320 బి గ్రేడ్-2300 నిర్ణయించిందని కావున రైతులు ప్రభుత్వకొనుగోలు కేంద్రం లలో విక్రయించి లాభాలు పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు



## ఉండవల్లి శ్రీదేవి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాల్వ. పేరయ్య

జనసముద్రంన్యూస్, నవంబర్ 18 పల్నాడు జిల్లా, కారంపూడి.

రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఉండవల్లి శ్రీదేవి ని కారంపూడి మండలం దళిత నాయకులు కాల్వ. పేరయ్య సోమవారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో మాదిగ యువతీ, యువకులు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారి ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా రుణాలను అందించి ఆదుకోవాలని అయన కోరారు. అలాగే రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సాతులూరి కుమార్ ను కలుసుకొని ఈ సందర్భంగా పేరయ్య శుభాకాంక్షలు తెలిపారు.



## వ్యవసాయ కమిటీ మెంబర్ కు ఘన సత్కారం

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 18)

హుజురాబాద్ పట్టణం సైదాపూర్ రోడ్డు లోని స్థానిక వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన శ్రీ బండారు సదానందంని ఘనంగా సత్కరించనైనది.ఇట్టి కార్యక్రమంలో టాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన బిడ్డ బండారు సదానందం హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ గా ఎన్నిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అట్టడుగు వర్గానికి చెందిన సామాన్య రైతులకు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేతట్లు తన వంతుగా నిరంతరం కృషి చేస్తూ అదేవిధంగా ప్రజలలో భాగమైన పెన్షనర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తూ రైతులతో పాటు సామాన్య ప్రజలందరి మన్ననలను పొంది భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించినారు ఈ సందర్భంగా బండారు సదానందం మాట్లాడుతూ తనను సత్కరించిన పెన్షనర్ల అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ పెన్షనర్ల సమస్యల కొరకు తన వంతు పాటు పడతానని తెలిపినారు.కార్యక్రమంలో బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునూరుద్దీన్, సందేల వెంకన్న, రాయి కంటి రామకృష్ణయ్య, తాటిపాముల కనుకయ్య, దాసరి మల్లేష్, దొంత హరికిషన్, గాజా బుచ్చి రాజం ,తాళ్లపల్లి రామకృష్ణయ్య, అంతడుపుల సారయ్య ,మూల మోహన్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎంపికైన ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ పట్టణ పరిధిలోమహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు 2024 సంవత్సరంనకు గాను బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మారావుపేట గ్రామ వాసి అయినా,ముంజాల రాజేందర్ గౌడ్ ఎంపికైనట్లు జాతియ అవార్డు కమిటీ వారు ప్రకటించారు,అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ...ఎస్. సి.ఎస్. టి,బి. సి. మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు,సంఘ సేవకులకు,రచయితలకు, కవులకు, మరియు స్వచ్ఛంద సంస్థలకు,ఈ అవార్డును అందజేయునట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం డిసెంబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా మాత్మ జ్యోతిబ పూలే నేషనల్ అవార్డును అందజేయునట్లు తెలియజేశారు. ఆలిండియాలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు.ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో... బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం గౌతమ్,రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, మరియు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటి ఐలయ్య పాల్గొన్నారుముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబ పూలె నేషనల్ అవార్డు కు నన్ను ఏంపిక చేసిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ కి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం. యం గౌతం కి రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు కి మరియు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటే ఐలయ్య కి విజయగిరి సమ్మయ్య కి ధన్యవాదాలు తెలుపుతూ నీను ఉస్మానియా యూనివర్సిటీ లో వున్నా రోజుల్లో తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొని, రబ్బరు బుల్లెట్ తిన్న తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుని గా, సమాజం లో జరిగే విద్య సమస్యలు, సమాజం లో జరిగే అనేక సమస్యల పైన ఆర్. కృష్ణ అన్న తో ఎన్నో ధర్నాలు, ఉద్యమాలో పాల్గొన్నాను, మోకు దెబ్బ రాష్ట్ర నాయకునిగా ఎన్నో కార్యక్రమాలు చేశాను, బీసీ లు సంక్షేమ పథకాలే కాదు, రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని 2022లో దాసు సురేష్ అధ్యక్షునిగా,బీసీ రాజ్యాధికార సమితి



ఏర్పాటు చేయడం జరిగింది, అప్పటినుండి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ప్రతి గ్రామ మండల జిల్లా కమిటీ ల తో పాటు, బీసీ లకు జరిగే అన్యాయ ల పైన నిరంతరం కొట్లాడుతూ గ్రామ స్థాయి నుండి చైతన్య తేవడానికి అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది, అనేక కార్యక్రమలు చేయడానికి నాకు సహకరించిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ కి, రాష్ట్ర నాయకులు ఊరుగొండ శివ కి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ కి శ్రీధర్ కి గోపి కి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పేద కాసు కుమారస్వామి కి రాష్ట్ర అధికార ప్రతినిది కట్ల విష్ణు కి రాష్ట్ర మహిళా ఉప అధ్యక్షులు రాలు ఎరుకొండ హైమావతి గారికి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల కవిత కి హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరి రమేష్ గౌడ్ కి, అధ్యక్షులు గాజు యుగేందర్ యాదావ్ కి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కొండ శ్రీశైలం కి మోకు దెబ్బ జిల్లా అధికార ప్రతినిధి లింగాల వీరబాద్రం గౌడ్ కి ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్ కి, కార్యదర్శి గడ్డం సమ్మయ్య కి గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపెల్లి శేఖర్ గౌడ్ కి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్ కి, జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న కి,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వల్లే శ్రీను అన్న కి, నా మిత్రులు కోరే కుమార స్వామి, లొంక అశోక్ కి కెళ్ళపు విష్ణు కి, కుండే ప్రభాకర్ ఊరుకొండ చంద్రశేఖర్ కి,నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేసిన నా కుటుంబ సభ్యులకు అందరికి ధన్యవాదాలు

# ఇంద్రభవన్లో సేవాదల్ వాలంటరీల గ్రామ మండల స్థాయి నాయకులు సంయుక్త సమావేశం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశానుసారం గాంధీభవన్ ప్రక్కన ఇంద్రభవన్లో సేవాదళ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సేవాదళ్ వాలంటరీస్ గ్రామస్థాయి మండల స్థాయి భూత్స్థాయి రాష్ట్రస్థాయి అన్ని నాయకులు పాల్గొంటారు మన భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రోగ్రాం ఇన్విటేషన్ ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ సేవ దళ్ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారు తెల్లదొరలను తరిమికొట్టే విధానాలు అప్పుడు హిందుస్థాన్ సేవాదళ్ ఏర్పాటు చేసి పోరాటంలో డాక్టర్ఎన్ఎస్ఆర్డికర్ గ్రామానకర్ర సాము ఎన్నో విద్యలు నేర్పించి బ్రిటిష్ వారిని తరికోటే విధానాలు చేసినారు ఆ కాలంలో ఎంతో గాంధీ సిద్ధాంతంతో ముందు నడిచి పోరాటం చేసినారు సేవాదళ్ అధ్యక్షులుగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ నిర్మించినారు సేవ దళ్ కూడా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న వంద సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో ఆల్ ఇండియా సేవాదళ్ ప్రెసిడెంట్ లాల్జీ దేశాయ్ పాల్గొంటారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమలరేవంత్ రెడ్డి వారు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు విప్పు గారు ఎమ్మెల్యేలు పాల్గొంటారు యాదాద్రి జిల్లా నుంచి 150 మంది సేవాదళ్ వాలంటరీ పాల్గొంటారు ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ భువనగిరి పట్టణ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్ జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ సామర్ల రవీందర్ జిల్లా జనరల్ సెక్రెటరీ



ఎండి మజార్ జిల్లా జనరల్ సెక్రెటరీ సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షులు సప్పిడి శిరీష ఉమారాణి శ్రీలత టౌన్ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి డాకుర్ ప్రకాష్ శనిగల ఉపేందర్ చలో గాంధీభవన్ 20 నవంబర్ 2024 కాంగ్రెస్ సేవాదళ్ మీటింగ్ వాలంటరీస్ తప్పనిసరి హాజరుకావాలని కోరుచున్నాము .

# ప్రజాపాలన విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్

## నవంబర్ 19న న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కాంగ్రెస్ 'ప్రజాపాలన విజయోత్సవ సభ'

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి వేలాదిగా సభకు విచ్చేసి సభ విజయవంతం చేయాలి కోరారు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి డిసెంబర్ 7తో ఏడాది పూర్తి అవుతుందిదశాబ్ది నియంతృత్వ పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనలోకి వచ్చిన రాష్ట్రం ప్రజలకిచ్చిన ఆరుగ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలుప్రజా శ్రేయస్సు,వికాసమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యాచరణ అమలుప్రజాపాలన విజయోత్సవ సభ వేదికగా ప్రజా సంక్షేమానికి పునరంకితమవున్న కాంగ్రెస్ ప్రభుత్వంప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కానున్న శుభసందర్భంలో నవంబర్ 19 న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో తలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతున్నదని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు,బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం సహాయం రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు,రూ. 2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని డా.మురళీ నాయక్ నాయక్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని వేల కోట్ల రూపాయల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని అన్నారు.ఇందిరమ్మ పేరు వినపడని,కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పొందని గ్రామమే వుండదని మహబూబాబాద్



ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ నాయక్ తేల్చి చెప్పారు.ఇందిరమ్మ సంక్షేమ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తెచ్చిందని డా.మురళీ నాయక్ తెలిపారు.సంక్షేమం,అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పరుగులు పెడుతున్నదని అన్నారు.ప్రజల శ్రేయస్సు,వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ,సోనియా గాంధీల నిర్దేశకత్వంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ సమర్ధ కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ తెలిపారు.విజయోత్సవ సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సందేశానిస్తారని డా.మురళీ నాయక్ స్పష్టం చేశారు.





# మత్తుత్తి ధనుంజయ స్వామి నందు మహాలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ నవంబర్ 19( హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ )హుజూర్నగర్ పట్టణంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416 జయంతి సందర్భంగా హుజూర్నగర్ లింగగిరి రోడ్డు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి గుడి ఆల యంనందు గురుస్వామి వెంకట నారాయణ చారి స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి ఘనంగా జరుపుకున్నాం.ఈ కార్యక్రమం పాల్గొన్నవారు రుద్రోజు శ్రీనివాస స్వామి%శ్రీ కళా స్వామి రాజు గురుస్వామి కుక్కునూరి శ్రీనివాస్ స్వామి శంబయ ధనుంజయ స్వామి మహాలక్ష్మి నందు తదితరులు పాల్గొన్నారు




# రైల్వే గేట్ మరో రెండు రోజులు మూసివేత

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 18 )

హసన్పర్తి నుండి కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్: 06 టి లో అత్యవసర మరమ్మతుల కారణంగా, హసన్పర్తి నుండి జయగిరి గ్రామాలను కలిపే రహదారిలోని గేటు గత ఎనిమిది రోజులుగా మూసి వేయబడిన విషయం విధితమే. దీనిని అదనంగా మరొక రెండు రోజులు పొడిగిస్తున్నట్టు అనగా ఈనెల 20- 11- 2024 వరకు మూసి వేయనున్నట్లు సెక్షన్ సీనియర్ ఇంజనీర్ నార్త్ కాజిపేట్ ఒక ప్రకటనలో తెలిపారు.



# వీఆర్వో బిక్షపతి కుటుంబాని పరామర్శ చిలువేరు సమ్మి గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కేసముద్రం విలేజ్ కి చెందిన వెంకన్న,(కీ.శే సత్యం),వీఆర్వో బిక్షపతి ల మాతృమూర్తి జవ్వాజి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట కీర్తి సుధాకర్ ఉట్కూరి రాజు, జనగాం వెంకట్,సముద్రాల మల్లయ్య,కీర్తి రజిని, డొనికల రాజు,రవి జగదీష్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జన సముద్రం న్యూస్ భీమారం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి అన్నారు సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు సంతోషం చంద్రశేఖర్ డైరెక్టర్లు పానుగంటి లక్ష్మణ్ ఆత్కూరి రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గద్దె రాంరెడ్డి కొత్తపెల్లి మోహన్ రెడ్డి వేల్పుల శ్రీనివాస్ అలకాటి తిరుపతి తైనేని రవి బానోత్ అమర్ సింగ్ తగరం మొండి పోటు రవీందర్ రెడ్డికోలా కిష్టయ్య తగరం మల్లయ్య పాల్గొన్నారు



# హరిహర అయ్యప్ప స్వామి అన్నదానం. పడిపూజ చేసిన స్వాములను ఘనంగా సన్మానం.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోఈరోజు పడిపూజ చేసిన స్వాములు శ్రీ చిగుర్లపల్లి చంద్రయ్య గౌడ్(18వ యాత్ర సందర్భంగా) వారిని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించడం జరిగింది,అనంతారం .శ్రీ మొట్టె రాకేష్ అండ్ ఫ్యామిలీ ఉప్పల్ ఈరోజు శ్రీ ఆర్ నరేంద్ర శర్మ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ నిర్వహించడం జరిగింది.అయ్యప్ప స్వాములకు 600 మందికి అన్న ప్రసాదము చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటిమల రాములు గురుస్వామి ఉపాధ్యక్షులు చింత రవి,మరియు సభ్యులు పోకల సోమన్న జీడిగం లక్ష్మయ్య సుగుల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు జనాభా ప్రతిపాదన ప్రకారం చట్టసభలలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని బీసీ కమిషన్ కోరిన పోత్నక్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ఉమ్మడి నల్లగొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి జిల్లాల తెలంగాణ వెనుకబడినలి తరగతుల కమిషన్ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులను పరిశోదించడానికి బహిరంగ విచారణ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి ప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కమిషన్ ముందు మాట్లాడుతూ బీసీ కులాలను జనాభా ప్రతిపాదకంగా రిజర్వేషన్లు ఉండాలని బహుజనులు కులాల వారిగా జనాభా ప్రతిపాదకంగా చట్టసభలలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని 1978లో ఎస్టి కుల జాబితాలో ఉన్న వంజరి కులస్తులను మళ్లీ ఎస్టి కుల జాబితాలోకి మార్చాలని కోరడం జరిగింది బిసి (డి) లో ఉన్న వంజరి కులాన్ని ఎంబిసి లో గుర్తించాలని కోరారు పార్లమెంట్ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారు కోరినట్లుగా దేశ వ్యాప్తంగా కుల గణనను చేపట్టాలని చట్టసభలలో బహుజనులకు జనాభా ప్రతిపాదకంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనను బహుజనులు సంపన్న వర్గాల ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ చౌటుప్పల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం19,నవంబర్,2024

# కరీంనగర్ లో విచ్చలవిడిగా నడుస్తున్న గంజాయి, గుట్కా,మట్కాను నివారించాలి

- సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం
- పోలీస్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేసిన సిపిఎం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 18: స్థానిక పోలీస్ కమిషనరేట్ లోని కమిషనర్ ఆఫ్ పోలీస్ ని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ నగరంలో ప్రకాశం గంజి,కిసాన్ నగర్, కాశ్మీర్ గడ్డ ,నాకా చౌరస్తా ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయి అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రకాశం గంజి కేంద్రంగా గుట్కా మట్కా వ్యాపారం జోరుగా సాగుతుందని దీని మూలంగా యువత, చిన్నపిల్లలు అక్రమ మార్గాలలో నడుస్తున్నారని అన్నారు. పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి గుట్కా మట్కా నివారించాలని, గంజాయి అమ్ముతున్న వారిపై చట్టా రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా మహంతి రావడం మూలంగా రియల్ ఎస్టేట్ మాఫియాలో, రౌడీ షీటర్లలో వణుకు పుట్టి నగరం ప్రశాంతంగా ఉందని అయితే గంజాయి విచ్చలవిడిగా నడుస్తుందని దీని మూలంగా యువత చెడు మార్గంలో పయనిస్తున్నారని ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ గంజాయి అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్దిష్టమైన సమాచారం ఉన్న ప్రతి ఒక్కరు పోలీస్ యంత్రాంగానికి తెలుపాలని అన్నారు.

వినతి పత్రం అందించిన వారిలో నగర కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య ఉన్నారు.

# మెటర్నల్ డెత్ రివ్యూ మీటింగ్ మాతృ మరణాలను తగ్గించాలి :-
## డాక్టర్ జి మురళీధర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో మెటర్నల్ డెత్ సమీక్షా సమావేశం , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకురివి మరియు తొర్రూరు వైద్యాధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

దీనిలో భాగంగా మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలరేటు తగ్గించాలని, మరణాలు జరగకుండా , గర్భిణీ స్త్రీల నమోదు మొదలుకొని, ప్రసవం అయ్యేవరకు ఆరోగ్య సేవలు అందించాలని, గర్భిణీ స్త్రీలు, రక్తహీనత లేకుండా, పౌష్టికాహారం తీసుకునేలాగా, కమ్యూనిటీలో అవగాహన



కల్పించాలని, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్స్ అందించాలని కోరడం జరిగింది. గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, మొదటి రెండు చెక్కపులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చే పరీక్ష చేయించుకోవాలని, మూడు నాలుగు చెకప్పులు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో చూయించుకోవాలని, గర్భిణీ స్త్రీల రవాణాకు 102 వాహనాన్ని వినియోగించుకునేలాగా అవగాహన కల్పించాలని పేర్కొనడం జరిగింది. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, సిజేరియన్ఆపరేషన్లనుతగ్గించాలనికోరడంజరిగింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, రుక్మద్దీన్ డిపిఎం, ఎల్ డి కంప్యూటర్ మనోహర్ వైద్యాలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా హైస్కూల్ స్థాయి విద్యార్థిని ,విద్యార్థులకు దేశభక్తి గీతాల “పోటీ నిర్వహించారు.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా హైస్కూల్ స్థాయి విద్యార్థిని ,విద్యార్థులకు దేశభక్తి గీతాల “పోటీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి సినీగేయ రచయిత, అమ్మకు దండం పెడతా పుస్తకం “రచయిత కవి కందుల ప్రేమ్ కుమార్ , మాట్లాడుతూ పాట ప్రజల చైతన్య దీపికని అన్నారు. పాట పరిధి చిన్నది పవర్ గొప్పది, పాట మాట కన్నా, ఆ మాటకొస్తే తూటా కన్నా, ఇంకా అంటే అణువు కన్నా, ఎక్కువ పెట్టిన ధనస్సు కన్నా, మహాశక్తివంతమైందని అన్నారు.. పాట మల్లెల్ని కాదు మంటల్ని కూడా చిమ్ముతుందని, అది చేతాడంతా వ్యాసమైన, ఉపన్యాసమైన ,”మూడు నిమిషాల పాటకు” సాటి రాదని తన రాగంతో రస రమ్య లోకాలను సృష్టిస్తుందని అన్నారు.

తన లయ లహరిలో ఊయలూపుతుందని. తన భావాన్ని సూటిగా, దాటిగా ,నాటి ఆలోచింపజేస్తుందని ఆచరణకు పురిగొల్పుతుందని పాట పోరాటాల బాటగా మారి అక్రమాలను అడ్డుకొని కోటగా నిలిచిందని,ఉద్యమాల ఊపిరిగా ప్రచారాల మాధ్యమంగా ఎంతగానో ప్రసిద్ధి చెందిందని స్వరాష్ట్ర సాధనలో పాటలే చైతన్య దీపికలై రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికాయని స్వరాష్ట్రం వచ్చిందంటే పాటే ప్రధాన ఆయుధమైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత లైబ్రేరియన్స్ జి విజయేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, అబ్బ గాని భాస్కర్ హిమబిందు, మాధవి బాలాజీ ,విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు సాహితీవేత్తలు పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో కల్తి నెయ్యి దందా చూసి చూడనట్టు గా అధికారులు

(జనసముద్రం న్యూస్,నవంబర్ 18
కరీంనగర్ ప్రతినిధి )

హుజురాబాద్ పట్టణ శివారులోని కొత్తపల్లి ప్రాంతంలో కల్తీ నెయ్యి వ్యాపారం జోరుగా సాగుతుంది.ఆంధ్ర ప్రాంతానికి చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తి ఏకంగా బోర్డు పెట్టి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గత కొన్ని సంవత్సరాలుగా ఈ దందా నిర్వహిస్తున్నాడు.

నెయ్యి తయారీ విధానంలో డాల్డా, పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ తో పాటు నెయ్యి ఫ్లేవర్ రంగు రుచి కోసం ఆరోగ్యానికి హాని కలిగించే వివిధ రసాయనాలు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా తయారు చేసినా కల్తీ నెయ్యిని రెస్టారెంట్లు, స్వీట్ హౌజులు, దేవాలయాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. కొన్ని అనుష్ కంపెనీ పేరుతో ముద్రించిన కవర్లలో ఆఫ్ లీటర్ ,లీటర్ నెయ్యిని ప్యాకింగ్ చేసి దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఈ దందా గత కొన్నేళ్లుగా సాగుతున్న మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. నామమాత్రంగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తీసుకొని గత కొన్నేళ్లుగా ఈ దందా చేస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

**పొయ్యి వెలగకుండానే నెయ్యి తయారీ...**

డైరీ సంస్థల నుంచి వెన్న కొనుగోలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు ఎలాంటి మ్యాన్ ఫ్యాక్చర్ లేకుండానే ఇక్కడ నెయ్యి ప్యాకింగ్ చేస్తున్నారు. ఇక్కడ తయారవుతున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. అయినప్పటికీ ప్యాకింగ్ మిషన్ ను ఏర్పాటు చేసి ఏలాంటి లేబుల్ లేని కవర్లలో నింపుతూ దుకాణాలకు విక్రయిస్తున్నారు. లేబుల్ లేని ప్యాకెట్లను స్వీట్ హౌస్ ,రెస్టారెంట్లు దేవాలయాల వద్ద సామాగ్రిని విక్రయించే దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. లేబుల్తో ప్యాకింగ్ చేసే కవర్లను కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఈ తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తే ఇక్కడ నెయ్యి తయారు చేస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు కనిపించకపోవడం శోచనీయం.

**అంతా కల్తీమయం**

నేడు వంటిల్లు అంతా కల్తీ అవుతుంది. తినే ప్రతి ముద్దలో అవే జాడలు కనిపిస్తున్నాయి. పప్పులో వాడే నెయ్యి, కూరలో వాడే పసుపు, మసాలాలు, ధనియాల పొడి ఇలా అన్ని కల్తీ అయితే ఇక మనిషి ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉంది. ఒకేసారి కనిపించకపోయినా క్రమేనా ఆరోగ్యం క్షీణించే పరిస్థితి ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. కల్తీ నెయ్యి మనిషి శరీరానికి ఎంతో హాని చేకూరుతుందని వారు పేర్కొంటున్నారు.

**పట్టించుకోని అధికారులు..**

పట్టణ శివారులో కల్తీ నెయ్యి అక్రమ దందా గత కొన్నేళ్లుగా సాగుతున్న మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకపోవడం సోషనీయం. కల్తీ పదార్థాల తో నెయ్యి తయారీ గురించి సంబంధిత అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కల్తీ నెయ్యి వ్యవహారం అధికారులకు తెలిసిన తయారీదారు నుంచి మామూలు దండుకుంటున్నట్లు తెలుస్తోంది.

# కీసర: అంకిరెడ్డిపల్లిలో ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

జనసముద్రం న్యూస్ నవంబర్ 18 కీసర ప్రతినిధి: అంకిరెడ్డిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 687/Aలోని ప్రభుత్వ భూమిని కొందరు ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారంటూ గ్రామానికి చెందిన మోర నాగరాజు సోమవారం కీసర మండల ఎమ్మార్వో అశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కానుమాయి కుంటను కూడా కబ్జా చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# కళాంజయం సమైక్య ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ దినోత్సవ వేడుకలు.



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 18: ప్రతినిధి

మల్కాజిగిరి కళాంజయం ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ దినోత్సవ వేడుకలను, సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గం ఇంద్రా నెహ్రూ నగర్ క్లస్టర్ లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కలాం జయం సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాంజలం గ్రూపులో ఉన్న నిరుపేదలైన మహిళలకు నిత్యవసరాల సరుకులు, చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ ఇంచార్జ్ చంద్రిక, బి ఓ డి అనిత, శ్యామల, పుష్ప, వహించారు. కార్యక్రమంలో ఈసీ లీడర్లు, అసోసియేట్స్ ఏ శారద తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

# గిరిజనుల జోలికివస్తే వూరుకోము గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి,బేషరతుగా వారిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది



జనసముద్రం న్యూస్ నవంబర్ 18:

సేవా లాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ గారి ఆదేశానుసారం లగాచెర్ల లో జరుగుతున్న ఫార్మా కంపెనీ.సమస్య పైన మా గిరిజన రైతుల భుములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వానికి వినతి పత్రం ద్వారా తెలియ పరుస్త వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారికి సేవా లాల్ సేన జిల్లా కమిటీ తరుపున వినతి పత్రాన్ని అందజేయడానికి వచ్చిన కలెక్టర్,సానుకూలంగా స్పందించక పోవడంతో కలెక్టర్, ఆఫీసు లో లేక పోవడం తో కాల్ కలక్టర్ ఆఫీసు లో లెటర్ ఇవ్వడంజరిగింది. సేవా లాల్ సేన తరుపున మరొక్క హెచ్చరిక మా సేవా లాల్ సేన కుటుంబ సభ్యులను,మా గిరిజన లంబాడి నాయకులను ముందస్తు అరెస్టు చెయ్యడం జరిగింది. మా సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుంది హెచ్చరిస్తూ రాబోవు రోజుల్లో మా గిరిజనులకు ఇబ్బంది పెడితే కొడంగల్ లో లగాచెర్ల పెద్ద ఎత్తున సిఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేస్తూ ఈనాటి కార్యక్రమాన్ని సేవా లాల్ సేన జిల్లా అధ్యక్షులు జె.శంకర్ నాయక్,జిల్లా సలహా దారులు కొర్ర బాలకృష్ణ నాయక్,ఉప అధ్యక్షులు రాజు నాయక్,సురేష్ నాయక్ వివిధ మండలాల కన్వీనర్లు,సేవా లాల్ సేన కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మంచిర్యాల జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిని కలిసిన గిరిజన నాయకులు



జనసముద్రం న్యూస్ నవంబర్ 18, జైపూర్:

మంచిర్యాల జిల్లా నూతన గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అంబాజీ జాదవ్ నుసోమవారం రోజున ఆదివాసి నాయక పోడ్ హక్కుల పరిరక్షణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గంజి రాజన్న నస్పూర్ లోని కలెక్టర్ కార్యాలయంలో కలిసి మంచిర్యాల జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ప్రవేశపెడుతున్న పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు వారి వెంట నాయకులు మనుబోతుల కుమార్ ఉన్నారు

# బురనోద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న తంగళ్ళపల్లి రవి కుమార్





యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.18,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలో కిసాన్ నగర్ బురనోద్దీన్(అవులియ) బాబా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి డిలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ పూలు,చాదర్ సమర్పించి,కులమతాలకు అతీతంగా జరుపుకునే ఉర్సు అందరూబాగుండాలనిఆదేవుడుఅందరినిచల్లగాచూడాలనివేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఊర్స్ కమేటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# వరుసగా నాలుగవసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఇస్లావత్ లచ్చిరాం నాయక్ రోజున బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ పట్టణం నందు జరిగిన తెలంగాణ స్టేట్గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఇస్లావత్ లచ్చిరాం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మరియు తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభానుచంద్రప్రకాష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఇస్లావత్ లచ్చిరాం నాయక్ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగవసారి కావడం విశేషం.

ఇస్లావత్ లచ్చిరాం నాయక్ మహబూబాబాద్ జిల్లా నూతనంగా ఏర్పడినప్పటి నుండి సంఘానికి అందించినటువంటి సేవలను గుర్తించి, సభ్యులు తిరిగి వారినే అధ్యక్షులుగా ఎన్నుకున్నారని ప్రాథమిక సభ్యులు మరియు వివిధ మండలాల బాధ్యులు తెలియజేస్తూ నూతన అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ కి అభినందనలు తెలిపారు.

# అలరించిన ఘటోత్కచుడు నృత్య రూపకం.






జనసముద్రం న్యూస్ నవంబర్ 19
( హుజూర్నగర్ నియోజకవర్గం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కే పి ఆర్ కన్వెన్షన్ హాల్ జనగామ క్రాస్ రోడ్ గాంధీనగర్లో వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ డిస్టిక్ గవర్నర్ రాచర్ల కమలాకర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రతిభావంతులను ఘనంగా సన్మానించారు అందులో భాగంగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ సినీ రంగస్థలం నటుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య ఘటోత్గజుడు నిత్య రూపం వీక్షకులను ఆకట్టుకుంది ఆయన కళారూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా నట శ్రీ గుంటి పిచ్చయ్యను పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకొట్ల లక్ష్మయ్య దంపతులు ఆశాలత సూర్యాపేట పట్టణ పుర ప్రముఖులు కళాకారులు నృత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజు నాయక్ ను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.18,
భువనగిరి నియోజకవర్గ
ప్రతినిధి,జనసముద్రం న్యూస్ బీబీనగర్:

ఫార్మా పరిశ్రమల పేరుతో కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజన,లంబాడీల భూములనుతీసుకోవాలని ప్రయత్నిస్తుండ డంతోచలో కొడంగల్లంబాడి హక్కులపోరాటసమితిరాష్ట్రకమిటీ పిలుపునిచ్చింది.

దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ను బీబీనగర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని,ఎన్ని అక్రమ అరెస్టులు ఎంత మంది పోలీసులు కాపలా ఉన్న 20వ తారీకు లగచర్ల రైతుల దగ్గరికి పోయి తీరుతాం వారి సమస్యలు ఏంటో తెలుసుకొని మీ దృష్టికి తీసుకొని వస్తామని రాజు నాయక్ అన్నారు.

# విట్టల్ రెడ్డి తల్లి దశదినకర్మకు.. నివాళులర్పించిన నాయకులు.

మెదక్ జిల్లా ప్రతినిధి ,
నవంబర్ 18 ( జనసముద్రం న్యూస్):-

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ జీడిపల్లి విట్టల్ రెడ్డి గారి తల్లి దశదినకర్మకు పాల్గొని నివాళులర్పించిన, చేగుంట తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్, మరియు కమ్మరి రాజు, రజనకు రాము, ఎండి నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 18

మానుకోట జిల్లా గూడూరు మండలం ఏపూర్ గ్రామపంచాయతీలో నవతెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ రామన్ననాయక్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ మౌనిక దిలీప్, ఉప సర్పంచ్ బయ్యా మల్లేష్, ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా బానోత్ రామ్మన్న నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంట్రీ హాస్పిటల్ వారు ఏజెన్సీ ప్రాంతమైన ఏపూర్ గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పేదలు కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు



చేపించుకోవాలి. ఏజెన్సీలో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అనంతరం ఏపూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిభిరం, న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడుగు లింగయ్య, నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బానోతు రామన్న నాయక్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ మౌనిక, దిలీప్, మాజీ ఉప సర్పంచ్ భయ్యా మల్లేష్, ఎమ్ఎల్ హెచ్ పి డాక్టర్ హిమాకర్, ఏఎన్ఎం రమాదేవి దారం, మేనేజర్ ధరావత్ బాలునాయక్, నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, సూపర్వైజర్ వంకుడోత్ రమేష్ పవర్, బానోత్ లక్ష్మణ్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్రాజశేఖర్,వెన్నెల,అనసూయ,ఉపాధ్యాయులు భూక్య బాలు, శ్రీనివాస్, మనోహర్, నేహారుణిత, అంగన్వాడి టీచర్ వంకుడోత్ యశోద, పాఠశాల ఉపాధ్యాయునిఉపాధ్యాయులు,ఏపూర్గ్రామఆశావర్కర్,అంగన్వాడీటీచర్లు,గ్రామపంచాయతీసిబ్బంది, విద్యార్థినివిద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.

# వెంకటాపురం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 18:

వెంకటాపురం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని చత్రిగడ్డకు ఆనుకొని ఒక్క చిన్న ప్రహారిగూడ మాత్రమే సరిహద్దుగా ఉండడంతో, అవతలి వైపు నుండి రాజీవ్ నగర్లోకి పాములు, విష పురుగులు రావడమే కాకుండా, వర్షాకాలంలో తీవ్రమైన వరద ప్రవాహంతో రాజీవ్ నగర్ ప్రాంతం కొన్ని రోజులపాటు జలమయంగా మారుతుందని,

ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేనుకోరగా...సోమవారం స్థానిక కంటోన్మెంట్ అధికారులుమహేందర్ శానిటరీ సూపరింటెండెంట్, ఎస్. ఓ, లు రాజు, రాజేష్,రామకృష్ణ ,ముఖద్దం సర్వేశ్ లను వెంటతీసుకుని సందర్శించారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గం, మరియు శాఖా పరమైన సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని,త్వరలోనేకంటోన్మెంట్ఉన్నతాధికారులను కలిసి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సి.చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సంపత్ మౌసీన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల కొరత లేకుండా చూడాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్ .

జనసముద్రం న్యూస్, పినపాక, నవంబర్ 18.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేయాలని,గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించి ప్రస్తుత వానాకాలం రైతులు పండించిన ధాన్యం సేకరణ చేస్తున్న ప్రభుత్వ ఏజన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పినపాక మండలము, ఉప్పాక గ్రామములో డిసియంస్ ద్వారా నిర్వహిస్తున్నటువంటి కేంద్రాన్ని, పినపాక మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. దీనిలో భాగంగా తేమ శాతము చూసే యంత్రముతో స్వయంగా ధాన్యాన్ని తన చేతులతో తీసుకుని మిషన్ లో పోసి తనిఖీ చేశారు. పేడిఅస్క్ రిమూవర్ తో బియ్యాన్ని వేరు చేసి గింజ పొడవు వెడల్పుని కెర్నర్ కేలిఫర్తో కొలిచి సన్నరకాల పరిధిలోకి వస్తుందా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు ధరతో పాటు





రాష్ట్ర ప్రభుత్వం అదనముగా కల్పిస్తున్న బోనస్ ఐదు వందల రూపాయలను రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. స్థానిక ఏఈఓలు నాణ్యతా ప్రమాణాలు రైతుల పొలాల్లోనే పరిశీలించాలాన్నారు. నాణ్యతా ప్రమాణాలు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రానికి పంపవలసినదిగా ఏఈఓ లను ఆదేశించారు.గన్నీ బ్యాగుల కొరత లేకుండాచూడవలసినదిగాఅధికారులనుఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం పాడైపోకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని,టాగింగ్ చేసినబిల్లులకుమాత్రమేవాహనాలుపంపవలసినదిగా ఆదేశించారు.

అలాగే ఎ గ్రేడ్రకాలకు,సన్నాలకు,సాదారణరకాలకు ప్రత్యేకముగావాహనాలుఏర్పాటుచేయవలసినదిగాఆదేశించినారు. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి కుర్షీద్ అహ్మద్, డి.సి.యం.స్. మేనేజర్, సిబ్బంది, ఎడిఎ బి. తాతారావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ , తహసిల్దార్ నరేష్ , వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయితిఅధికారివెంకటేశ్వరరావు,ఎ.పి.యం.ఐ .కె.పి జ్యోతి , ఎపివొ.ఇజియస్ వీరభద్ర స్వామి, సెక్రటరీలు,స్థానికఅధికారులు,రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి





**- మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్...**

**- కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యధికారి శ్రీరామ్....**

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం,
నవంబర్ 18 (జనసముద్రం న్యూస్ ):

ప్రజలకు ఏ రోగం వచ్చిన ఆదుకునే దేవుండ్లుగా... ఉన్న డాక్టర్లపై....ఎంతో నమ్మకంతో ఆస్పత్రికి ప్రజలు వచ్చి.... డాక్టర్ చూస్తే రోగం బాగుపడుతుందని... ఎంతో ఆశతో వస్తుంటారు...

రోగుల పట్ల సద్భావనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు. సోమవారం నాడు కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ డాక్టర్ నవీన్ కుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న గదులన్నింటినీ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టాఫ్ అందరికీ సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక్కడ రోగులకు ఇచ్చే సర్వీసు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగానే రోజు మీ వీధిలో నిర్వహించుకోవాలని మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ , ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి హర్ష , మదన్మోహన్ ఎంపీహెచ్ ఈఓ , యేసుమని పిహెచ్ ఎన్ , మార్తా సూపర్వైజర్ , ఫార్మసిస్ట్ సరిత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు ఇవ్వాలి

# -ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లా నరేందర్

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.18
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:- తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సి,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య,వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లుసమస్యలనుపరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వినర్ నల్లా నరేందర్ కోరారు.సోమవారం డిఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.గంగాధర్ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ కేజీ నుంచి పేజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని,

ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు.సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలిప్రతీగ్రామంలోఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముందు 9 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు.ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు.అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం



వ్యవసాయ భూమిని ఇవ్వాలని,అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు.

ఈ 5 పథకాలకుపూలే, అంబేడ్కర్, సాహుమహారాజ్, కాన్షీరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద,మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ యాదవ్,జిల్లా నాయకులు మహేష్ మహారాజ్,శ్రీకాంత్మహారాజ్,శివ,రవి,అశోక్,సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు సాధుల శ్రీనివాస్ కి మా, వాకర్స్ ఘన సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబబాద్ పట్టణ పరిధిలో నిజాయితీ నిబద్ధతగల ఆదర్శ కమ్యూనిస్టుగా సాదుల శ్రీనివాస్ జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు అన్నారు

మానుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మా అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుపల్లి ఉపేంద్రం మరియు వాకర్స్ సంఘాల ఆధ్వర్యంలో మానుకోట జిల్లా సిపిఎం కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున ఘనంగా సన్మానించడం జరిగిన

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తను నమ్మిన సిద్ధాంతం కోసం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న సాదుల శ్రీనివాస్ఎంతోమందికిఆదర్శనీయమని, పార్టీలకతీతంగా మానవ సంబంధాలను కొనసాగిస్తున్న మంచి స్నేహశీలి అని కమ్యూనిస్టు పార్టీకి మూడవసారి కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉషోదయ వాకర్స అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్, సుంకర వెంకటేశ్వర్లు కాబరబోయిన శ్రీనివాస్ అవారీ రంగన్న,భాస్కర్,వేణు మార్కండేయులుతదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**- ధాన్యం తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోవద్దు**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

గంగాధర మండలం కురిక్యాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు రైతులకు కావల్సిన సౌకర్యాలు కల్పించడంతో పాటు కొనుగోళ్లలో వేగం పెంచాలని సూచించారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయొద్దని ఒక కిలో అదనంగా జోకిన కూడా ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం అమ్మిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని, తక్కువ ధరలకు ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

# -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.18,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ మండలం పంతంగి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్నియాదాద్రిజిల్లాకలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.రైతులు తెచ్చే దాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.రైతుల పండించిన ధాన్యం తేమశాతాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు.

# ఎమ్మెల్యే వీరేశంను సత్కరించిన గ్రంథాలయ చైర్మన్ అవైస్ చీస్తి



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.18,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా తన నియామకానికి సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అవైస్ చీస్తి.

# అండెం కొండల్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
నవంబర్.18,జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి తండ్రి అండెం కొండల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ సంఘటన తెలిసిన టీపీసీసీ మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్ గుండాల మండలం నూనె గూడెం గ్రామంలో కొండల్ రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కుమారుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అండెం కొండల్ రెడ్డి మృతి బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,వారి క్రమశిక్షణ నిబద్ధతకు సమైక్య శ్రామైక జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు,కార్యకర్తలు,నాయకులు హాజరై నివాళులు అర్పించి ఇంటి నుండి శ్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కట్టెకోల లచ్చయ్య నిన్నటి రోజున గుండెపోటుతో మరణించగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలలో వారికి అవకాశం కల్పించడంతో పాటు వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# మల్యాల గ్రామస్తులతో డిఎఫ్ఓ సమావేశం

జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ నవంబర్ 18



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మల్యాల గ్రామస్తులతో జిల్లా అటవీ శాఖ అధికారి శివ ఆసీస్ సింగ్ సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం అయినా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామస్తులకు పునరావాస కాలనీలో చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ సుష్మారావు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.18
,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలో పంజాల రమేష్ గౌడ్ స్వగృహంలో నిర్వహించిన శ్రీ హరిహారపుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram